నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

'మద్దతు ధరకు ధాన్యం కొనని మిల్లర్లు'

నవతెలంగాణ-మిర్యాలగూడ

మద్దతు ధరకు మిల్లరు ధాన్యం కొనడం లేదని దీంతో రైతుల నష్టపోతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటకు అమ్ముకునేటప్పుడు మిల్లర్ల దోపిడీకి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు. కనీసం వద్దు ధర చెల్లించాలని ప్రభుత్వం ఉన్నతాధికారులు పదే పదే ప్రకటనలు చేస్తున్నప్పటికీ మిల్లర్లు మాత్రం మద్దతు ధరకు కొనడం లేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు అనేక సాకులు చూసి ధర తగ్గిస్తున్నారని అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. ధాన్యం మిల్లులకు ఎక్కువగా వస్తే ధర తగ్గించి ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు మిల్లర్లు తో సమన్వపరచుకొని రైతులకు మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

7న ఎంజీయూలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఈనెల 7న ఎంజీయూలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు డైరెక్టర్ ప్లేస్మెంట్ సెల్ డాక్టర్ వై ప్రశాంతి ప్లేస్మెంట్ కోఆర్డినేటర్స్ డాక్టర్ వెంకట్, డాక్టర్ శేఖర్, డాక్టర్ సత్యనారాయణరెడ్డి, సమ్రీన్. బేగం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్రం మొత్తంలో బోధన బోధనేతర సిబ్బందిని నియమించటానికి ప్లేస్‌మెంట్ యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ సెమినార్ హాల్ నందు నిర్వహించనున్నట్టు తెలిపారు.పీజీ, బీఈడీ, యూజీ బీఈడీ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు.ఇతర వివరాలకు 9010203857 ను సంప్రదించాలని కోరారు.

గుండెకు ఏది భరోసా?



వందలాదిమంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వాస్పత్రికి వైద్యం కోసం నిత్యం వస్తున్నప్పటికీ ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలో గాని ప్రధాన ఆస్పత్రిలోగాని గుండె నిపుణుల పోస్ట్ నేటి వరకు మంజూరు కాలేదు. రాష్ట్రాలు మారినా రాజులు మారినా రాజ్యాలు మారినా ప్రభుత్వ చికిత్సలో గుండెకు సంబంధించిన ప్రత్యేక వైద్యులు లేరు. కరోన మహమ్మారి ప్రబలి తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రతి పది మరణాల్లో ఎనిమిది మంది గుండెపోటుతో మరణిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుత ప్రజల ఆహారపు అలవాటుతో పని ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం బయటి ఆహార పదార్థాలను ఎక్కువగా తినడం కారణంగా గుండె వ్యాధి లక్షణాల తో ఎక్కువమంది ఆస్పత్రులకు వెళ్తున్నారు.

ప్రభుత్వాస్పత్రిలో గుండె జబ్బుకు లభించని వైద్యం

గుండెపోటు పేరుతో దోచుకుంటున్న ప్రయివేటు ఆస్పత్రులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రతి జీవికి ఆయు పట్టు గుండె. గుండె అనేది మనుషుల ఆయుషు నిర్ణయించే ప్రధాన అవయవం. ఇలాంటి గుండెకు ప్రభుత్వాస్పత్రిలో వైద్యం లేదని చెప్పొచ్చు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో. నల్లగొండ ప్రధాన ప్రభుత్వాస్పత్రి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిల్లో గాని,ఉన్న మెడికల్ కళాశాలలోగాని గుండె వైద్య నిపుణులు ఎవరు కూడా ప్రత్యేకంగా లేరు. నల్లగొండ జిల్లాలో జిల్లా ప్రధాన ఆస్పత్రితో పాటు మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు, ఉప కేంద్రాల ద్వారా రోగులకు సేవలు అందిస్తున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరోగ్య కేంద్రాలు ఇలా..

నల్లగొండ జిల్లాలో 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 257 పల్లె దవఖానాలు,96 ఉప కేంద్రాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 171 పల్లె దవఖానాలు,82 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి, యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 ప్రాథమికఆరోగ్య కేంద్రాలు,166 పల్లె దవఖానాలు, 81 ఆరోగ్య ఉప కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటితోపాటు నియోజకవర్గాల్లో వంద పడకల ఆస్పత్రులు, 30 పడకలఆస్పత్రులు రోగులకు సేవలు అందిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల స్థాయిలో నియోజక వర్గస్థాయిలో జిల్లా స్థాయిలో వందలాదిమంది రోగులు ప్రభుత్వాస్పత్రులకు వైద్య నిమిత్తం వచ్చి పోతున్నారు. గుండెకు సంబంధించిన వ్యాధితో వచ్చినవారికి సివిల్ సర్జన్ డాక్టర్లు పరీక్షించి చికిత్స చేస్తున్నారు.

అందుబాటులోని వైద్య పరీక్షలు.

ఈసీజీ ,టుడికో, టిఎంటి, టిఆర్‌ఓపి, ఎంజో గ్రామ్ సంబంధించిన పరీక్షలు చేయాల్సిన ఉంటుంది.కేవలం ప్రభుత్వాస్పత్రిలో ఎక్స్‌రే, ఈసీజీ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. నల్గొండ ప్రభుత్వాస్పత్రిలో టుడికో ఉన్నప్పటికీ కార్డియాలజిస్ట్ లేకపోవడంతో వృథాగా ఉన్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు

గుండెపోటు పేరుతో దోచుకుంటున్న ప్రయివేట్ ఆస్పత్రులు

ప్రభుత్వాస్పత్రిలో గుండె చికిత్సకు సంబంధించిన వైద్య పరీక్షలు అందుబాటులో లేకపోవడంతో చాతిలో నొప్పి వచ్చిన, కండ్లు తిరిగిన, నడిచేటప్పుడు ఆయాసం వచ్చిందని వైద్యుల దగ్గరికి వెళితే వైద్య పరీక్షల పేరిట ప్రయివేటు ఆస్పత్రులు దోచుకుంటున్నారు. అవసరం లేకపోయినప్పటికీ కొన్ని ల్యాబ్‌లలో ఆయా ఆస్పత్రులతో ఒప్పందం చేసుకొని తప్పుడు రిపోర్ట్ ఇస్తూ బలవంతంగా గుండెకు సంబంధించిన చికిత్స చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

నల్లగొండలో ఓ ప్రయివేటు ఆస్పత్రిలో ఉన్న రేట్లు

కార్డియాలజీ ఓపీ-550, ఈసీజీ-300, టుడికో-1500, టిఎంటి-1600, టిఆర్‌ఓపి -1600, ఎంజో గ్రామ్ 16000 తీసుకుంటున్నారు.

కార్డియాలజిస్ట్ కావాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం
డాక్టర్ అరుణ కుమారి, నల్లగొండ ప్రభుత్వాస్పత్రి సుపరింటెండెంట్

ప్రభుత్వ ఆసుపత్రులకు గుండె చికిత్స కోసం వచ్చే రోగుల కోసం సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం. ప్రస్తుతం సివిల్ సర్జన్ సహకారంతో గుండె సంబంధించిన వ్యాధుల కు చికిత్స అందిస్తున్నాం గుండె సంబంధించిన అవసరమైన వారికి హైదరాబాదులోని నిమ్స్ గాంధీ ఉస్మానియా ఆస్పత్రికి రిఫర్ చేస్తున్నాం.



సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
యువతేజం జాబ్ మేళాకు భారీ స్పందన
112 కంపెనీల తో 134 స్టాల్స్ ఏర్పాటు
పదివేలపైగా నిరుద్యోగులు హాజరు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

శాంతి భద్రతల తో పాటు, పోలీసు శాఖ సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పోలీస్ శాఖను అభినందించారు . జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన. యువతేజం మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో కనీసం 30 వేల బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషమని అన్నారు. పోలీసులు 24 గంటలు పని చేసే ఉద్యోగులుగా ప్రజల భద్రతతో పాటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో పోలీస్ తరఫున ఇంత పెద్ద జాబ్ మేళా నిర్వహించడం జిల్లాలో మొదటిదని అన్నారు. ఈ జాబ్ మేళాలో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాల కోసం వచ్చారని అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మరో జాబ్ మేళాను త్వరలోనే నల్గొండ లో ఏర్పాటు చేస్తామన్నారు. మాదక. ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దడంలో మిషన్ పరివర్తన్ ను అమలు చేయడం, అలాగే ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను అందజేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారు మొదటిసారి వేతనం తక్కువగా ఉన్నప్పటికీ నిరాశపడవద్దని, అనుభవం కోసం కృషి చేయాలన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 112 కంపెనీలు వచ్చాయని, సుమారు 2500 ఖాళీలు ఈ జాబ్ మేళాలో భర్తీ చేయనున్నామని, 4,000 మంది అభ్యర్థులు ఇప్పటివరకే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కువగా 45 వేల జీతానికి ఉత్తర్వులు ఇచ్చినట్టు తెలిపారు.జాబ్ మేళాలో హాజరైన వారందరికీ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా భోజన సదుపాయం కల్పించడం పట్ల ఆయన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ మౌనిక వందన సమర్పణ చేయగా, డీఎస్పీ శివరాంరెడ్డి రాజశేఖర్ , జాబ్ కో-ఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

యువతేజం జాబ్ మేళాకు భారీ స్పందన..

జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో. నిర్వహించిన. యువతేజం మెగా జాబ్ మేళాకు నల్లగొండ జిల్లా నలుమూలల నుంచి విలేజ్ పోలీస్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతను ముందస్తుగా జిల్లాలోని పోలీస్ స్టేషన్ లలో. పేర్లను నమోదు చేసుకొని వాహనాలు ఏర్పాటు చేసి జాబ్ మేళాకు తీసుకొచ్చారు. ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా కు తరలి వచ్చారు. సాయంత్రం5 గంటల వరకు జాబ్ మేళా సాగింది మొత్తం పదివేల పైగా నిరుద్యోగులు జాబ్ మేళా లో పాల్గొన్నారు.



కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలు : మంత్రి
క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభం

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 23.75 కోట్ల రూపాయలతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించారు. రానున్న సంవత్సర కాలంలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. గాంధీ,ఉస్మానియా ఆసుపత్రులలో లివర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు,ఇతర అధికారులు ,టి ఎస్ఎంఐడిసి ఈఈ జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యానికి మద్దతు ఇవ్వకపోతే చర్యలు

- మిల్లర్ల సమావేశంలో సబ్ కలెక్టర్
- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-మిర్యాలగూడ

ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ హెచ్చరించారు. 'కొనుగోలులో కొర్రీలు' అనే శీర్షికతో శనివారం నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రెవెన్యూ సివిల్ సప్లై అధికారులతో పాటు మిల్లర్లతో సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కొన్ని రోజులుగా మిల్లర్లు సన్న రకం ధాన్యానికి 200 నుంచి 300 రూపాయలు తక్కువగా దరవేస్తున్నారని ముఖ్యంగా అదే రకాల సన్నరకం దాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిరాకరించినట్లు పత్రికలో వార్తలు వస్తున్నాయని గుర్తు చేశారు. పచ్చి, డ్రై పేరుతో ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నట్లు తమ దష్టికి వచ్చిందన్నారు. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం ట్రాక్టర్లు రోడ్డుపై నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని చెప్పారు. అన్ని రకాల ధాన్యానికి తప్పనిసరిగా మద్దతు ధర ఇవ్వాలని సూచించారు. సాకులు చూపి ధాన్యం కొనకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావతం కాకూడదని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హరిబాబు, సివిల్ సప్లై జావిద్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ,అధ్యక్షులు గౌరవ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి, సంతోష్ రెడ్డి, బండారు కుశలయ్య, గుడిపాటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్నదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మండల సమీపంలోని సూర్యతేజ రా అండ్ పారాబాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్‌కు ధాన్యం తరలించిన రైతులకు యాజమాన్యం శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లు యజమాని జయిని మురళి మాట్లాడుతూ తమ మిల్లుకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు గత 15రోజులుగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కష్టించిన పండించిన రైతులు ధాన్యం తీసుకొచ్చి ఎండలో ఆకలితో ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను తాము అన్నదానాన్ని గత కొన్నేండ్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ కలిగి ఉండాలని, రైతులను, పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పైడిమర్రి రంగనాద్, పైడిమర్రి సురేష్, జయిని ప్రకాశ్, సతీష్, శ్రీరాంరెడ్డి, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూర్

రబీలో వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కొనుగోలుకేంద్రాలను వెంటనే ప్రారంభించాని ,తరుగు తూకంలో మోసాలను అరికట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, సిహెచ్.లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్లో వరి ధాన్యం బాగా పండిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు అక్కడక్కడ ప్రారంభించారన్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో టెంటు వేసి మంచినీళ్ల సౌకర్యం కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో తూకాల్లో మోసం తరుగు పేరుతో తీయడం లాంటి సంఘటనలు జరుగుతున్నందున అధికారులు మరింత జాగ్రత్తతో వ్యవహరించాలని కోరారు. లేకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, వరికుప్పల ముత్యాలు, ఈరటి వెంకటయ్య, కొత్తపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సన్న బియ్యం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కాంగ్రెస్‌తోనే పేద ప్రజలందరికీ రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ సాధ్యమని మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో రేషన్ దుకాణం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడం అది కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టేటటువంటి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్లు బోడ యాదయ్య మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ శంకర్ నాయక్, ఆంజనేయులు, లాల్ మహమ్మద్, లబ్దిదారులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి



- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం వద్ద ఏర్పాటుచేసిన సభలో



ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఈనెల 7న అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించనున్నామని ,దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ను బాగు చేయించేందుకు 25 లక్షల రూపాయలను జిల్లా మినరల్ ఫండ్ నుండి ఇవ్వాలని కలెక్టర్ తో కోరారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని కొనియాడారు. అంతకుముందు మర్రి గూడచౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, చక్రాల రామరాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, దున్న యాదగిరి,బుర్ర సుధాకర్ , కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడారు. .అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా కళా ప్రదర్శన ఇచ్చారు.

మిర్యాలగూడ : జగ్జీవన్ రామ్ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిరుమర్రి కృష్ణయ్య, మాధవి, గాయం ఉపేందర్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, దేసిడి శేఖర్ రెడ్డి, బెజ్జం సాయి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పట్టణంలోని వై జంక్షన్ వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డా. జె రాజు, సైదమ్మ మచ్చ ఏడుకొండలు, తలకొప్పుల సైదులు, మాడుగుల



శ్రీనివాస్, కోడి రెక్క మల్లయ్య దినేష్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఎంపీడీవో శేషగిరి శర్మ సూపరింటెండెంట్ కరుణాకర్ రావు నాగయ్య ఉపకార నిర్వాణాధికారి క్యాసి , సిబ్బంది పాల్గొన్నారు

సబ్ కలెక్టర్ కార్యాలయంలో...


బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించినారు. చిత్రపటానికి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, జమాల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను శనివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దండ శ్రీనివాస్ రెడ్డి , జాతీయ నాయకుల విగ్రహాల కమిటీ అధ్యక్షులు పులిమల కృష్టారావు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆడెపునాగార్జున, మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య,తగరం శ్రీను,మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి హైమద్ అలీ, ఎంపీటీసీ బుడిగపాక లక్ష్మణ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ ఆడెపు



రామలింగయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మునిసిపల్ చైర్మెన్ చౌగోటని రజిత శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ ఎస్.కె జమీరుద్దీన్, కమిషనర్ బాలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల సైదులు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, ఏవిఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపీ రెడ్డి



తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో :

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ, నాయకులు దొరేపల్లి ఎల్లయ్య, గుడుగుంట్ల బుచ్చి రాములు, జమదగ్ని వంటపాక నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక బస్ డిపో వద్ద అన్ని పార్టీల (మిత్రపక్షాల) నాయకులు కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో చిరుమర్తి యాదయ్య, చింతపల్లి బయన్న ,కొత్త నరసింహ, అది మల్ల యాదగిరి అదిమల్ల నరసింహ, లింగాల యాదయ్య, చిరుమర్తి సైదులు చింత సైదులు ,పుల్లెంల వెంకన్న, నడింపల్లి నరేష్ అల్లే పరమేష్ ,ముప్పిడి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంజి యూనివర్సిటీలో...

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ



సేవా పథకం ఎస్సీ ఎస్టీ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ రిజిస్టర్ ఆచార్య అల్వాల రవి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ సేవా పథకం సమన్వయకర్త ,ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ మద్దిలేటి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ,సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రేమ్ సాగర్ , జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎం ఆనంద్, డాక్టర్ రామచంద్రం, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, వీరస్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

కేతపల్లి : మండలంలోని బండ పాలెం గ్రామంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఎమ్మార్పీఎస్ నాయకులు వంగూరి ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మాజీ సర్పంచ్ వంగూరి రామన్న ,జిల్లా ఉపాధ్యక్షులు వంగూరి ప్రసాద్ మాదిగ వివిధ పార్టీల ముఖ్య నాయకులు శ్రీనివాసరావు , జక్కల రవి వర్మ యాదవ్ కేతపల్లి ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నకిరేకంటి వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలో ప్రధాన దేవాలయమైన శ్రీ కోదండ రామ స్వామి వారి దేవస్థానము శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబైంది.పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న కోదండ రామాలయ కల్యాణ ప్రాంగణము నందు లోక కళ్యాణం కొరకు ప్రతి సంవత్సరము జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం జరుపటకు ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగయ్య నాలుగవతరమైన నాగు బండి రఘురామ్, సాయి ఆశ్రిత దంపతుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవానికి వచ్చే భక్తుల కొరకు నీడ పందిళ్లు, చల్లని తాగునీరు, పానకము, తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించాలని కోరారు.ఏర్పాట్లకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ సిబ్బందికి,నిర్వాహకులకు ఆలయ ధర్మకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

దళితవాడలో సహపంక్తి భోజనం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణంలో గౌరవ సివిల్ సప్లై ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తంకుమార్‌రెడ్డి ఆదేశాల అనుసారం స్థానిక దళితవాడ తిలక్‌నగర్‌లో దళితులతో కలిసి హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యంలో పంపిణీ భాగంగా రేషన్ కార్డు ద్వారా తీసుకున్న సన్నబియ్యంతో జడ సుధాకర్ ఇంట్లో, కాంగ్రెస్ నాయకుడు దగ్గుబాటి బాబురావు ఆహ్వానం మేరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దగ్గుపాటి బాబురావు,సులువ చంద్రశేఖర్, వల్లపుదాస్ కృష్ణ, సైదా మేస్త్రి, కోడిమెల లక్ష్మణ్, దగ్గుపాటి రమేష్,పిల్లి శివ, గొట్టిముక్కుల రాములు, బొల్లెద్దు అరుణ్ ,కొలపూడి కళ్యాణ్,జడ సుధాకర్,జడ సుజాత,దగ్గుపాటి సుశీల, దగ్గుపాటి అపరంజమ్మ పాల్గొన్నారు.

రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మిర్యాల

- ఆకాశమంత గాలిగోపురం
- మహాభారత రామాయణ యుద్ధ విశేషాలను కల్పించే
- శిల్పాలు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దా
- దేవాలయ చైర్మెన్ గోరుగంటి రామచంద్రరావు



నవతెలంగాణ-నూతనకల్

రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన కలిగిన మండల పరిధిలోని మిర్యాల సీతారామచంద్ర స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీర్చే గొప్ప ఆధ్యాత్మిక దేవాలయంగా విరాజిల్లుతుంది గత ఉమ్మడి రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం వల్ల మరుగున పడ్డ ఆలయ ప్రతిష్ట వైభవం ప్రజాదారణ స్వరాష్ట్ర పాలనలో నూతన జిల్లాలో అభివృద్ధికి పురుడుపోసుకుంది. నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి జిల్లా కలెక్టర్ సురేంద్ర మోహన్ సుమారు 11 లక్షలా 95 వేల నిధులు కేటాయించి ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం ఆలయంలో గదుల పునర్నిర్మాణం చేయడంతో ఆలయ పరిసరాలు అందంగా కనిపిస్తున్నాయి. ఇప్పుడు పూర్వ వైభవానికి సిద్ధమవుతుంది, శ్రీరామ నవమి ,సందర్భంగా పది రోజుల పాటు ఈ ఆలయంలో ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు ఈ కల్యాణ మహోత్సవానికి సూర్యాపేట నల్లగొండ ఖమ్మం వరంగల్ మహబూబాద్ జిల్లాల నుండి వేలాదిగా భక్తులు ఆలయాన్ని చేరుకుంటారు.

ఆలయ విశిష్టత

పూర్వం ఈ ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది శ్రీ రాముడు కైకేయి కోరిక మేరకు అయోధ్యను వదలి సీతా లక్ష్మణ సమేతంగా అరణ్యవాసానికి వెళుతుండగా ప్రస్తుత ఆలయ ప్రాంగణంలో కొంత సేపు సేద తీరాడని అని ప్రచారంలో ఉంది. అందువల్ల ఎక్కడ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఆలయ నిర్మాణం జరిగినప్పటి నుండి నేటి వరకు ప్రతి యేటా శ్రీరామనవమి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ధ్వజారోహణం సందర్భంగా వేసి గరుడ ముద్దును ఆరగించిన మహిళలకు సంతాన ప్రాప్తి కలుగుతుందని, భక్తులు వెంటనే కోరికలు తీరుతాయని వారి నమ్మకం.

ప్రత్యేక ఆకర్షణగా గాలిగోపురం

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల లోనే,ఎత్తైన గాలిగోపురంలలో ఒకటైన ఈ గోపురం 1942లో కడారి పాపయ్య, కాస రంగయ్య ,లు నిర్మించిన ఈ ఆలయం లో గొప్ప శిల్పకళా సంపద ఉంది 52 అడుగుల ఎత్తు కలిగి ఉన్న భారీ గాలిగోపురం ఈ ఆలయ విశిష్టత చెప్పుకుంటున్నారు గాలిగోపురం పై రామాయణం మహాభారతం ఇతివృత్తాలను యుద్ధాలు చేసే సంఘటనలను తెలియజేసే శిల్పకళ ను కలిగిన ఉండటం ఈ గాలి గోపురం యొక్క ప్రత్యేకత.

కోనేరు..

1942వ సంవత్సరంలో ఆలయానికి చెందిన కోనేరును దాదాపు 50 అడుగుల లోతు రాతి కట్టడంతో మెట్లు కట్టారు అందులో ఇప్పటికీ నీరు ఉండడం విశేషం.

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి
దేవాలయ కమిటీ చైర్మెన్ గోరుగంటి రామచంద్రరావు



ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించి, కల్యాణ మహోత్సవం పట్టు వస్త్రాలను ప్రభుత్వం అధికారికంగా అందించాలి. ఎంతో పేరు ప్రఖ్యాతలు కలిగిన గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన మిరియాల సీతారామచంద్రస్వామి ఆలయం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి.

కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి
దేవాలయ కార్య నిర్వహణ అధికారి కుశలయ్య

సుమారు ఆరు జిల్లాల నుండి వచ్చే భక్తులకు అన్ని మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ ఏర్పాట్లను పూర్తి చేశాం. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు



నవతెలంగాణ-సూర్యాపేట

నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన సమానమైన విద్యను అందించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు అన్నారు. ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024 డీఎస్సీలో నూతనంగా నియామకం కాబడిన ఉపాధ్యాయులకు శనివారం స్థానిక జిల్లా సంఘం కార్యాలయంలో పాఠశాల నిర్వహణ సర్వీసు నిబంధనలు సెలవు నిబంధనల పై జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన అవగాహన తరగతులో ఆయన మాట్లాడారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన సమానమైన విద్యను అందించాలని ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలన్నారు.. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫార్మ్ ను అందించాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన చార్జీలను పెంచాలని, ఏజెన్సీలకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతన పిఆర్సి రిపోర్టును వెంటనే ప్రకటించాలని పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు సమాజం అనే అంశం పై జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ ఉపాధ్యాయులకు బోధించారు. మధ్యాహ్నం రెండవ సెషన్ లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆది మూలం వెంకట్ ఉద్యోగ ఉపాధ్యాయుల,సర్వీస్ నిబంధనలు, సెలవు నిబంధనల అంశాన్ని బోధించారు, నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో, నిజాయితీగా పనిచేసి భావిభారత పౌరులను తీర్చిదిద్దాలని సూచించారు. వృత్తి నిబద్ధత తో పాటు నిరంతర అధ్యయనం చేస్తూ సర్వీస్ అంశాల పట్ల అవగాహన కల్పించుకోవాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె యాకయ్య జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, కేరణ భారతి ,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి క్రాంతి కుమార్ ,జిల్లా కార్యదర్శులు ఆర్ దామోదర్, బి ఆడం, ఎం నాగేశ్వరరావు, వి రమేష్ ,సిహెచ్ రమేష్, డిలాలు, కే పాండురంగ చారి ,కే జ్యోతి ,ఎం రవీందర్ ,ఎన్ సాంబయ్య ,డి శ్రీనివాసచారి, చంద శ్రీనివాసరావు, ఆర్ శ్రీను, పి అభినవ్, బి ఆనంద్, టీ కరుణాకర్ రెడ్డి, ఏ సీనయ్య, రాంజీ దయాకర్ ,ఎం వంశీ, బి పాపిరెడ్డి ,బి రమేష్, ఎం యాదయ్య, కే రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి

- చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి కృపాకర్,
- లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి



నవతెలంగాణ-సూర్యాపేట

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి అన్నారు.శనివారం స్థానిక ఎంజీ రోడ్డులో మణి డెంటల్ హాస్పిటల్ పక్కన గల శ్రీ భగవాన్ ఆయుర్వేదిక్ బిల్డింగ్ నందు స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోసి, మగ్గం వర్క్స్ ఉచిత శిక్షణ తరగతులను వారు ప్రారంభించి మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదిగేందుకు ఈ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందేలా మూడు నెలల పాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ముందుండాలని అన్నారు. అనంతరం టైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షురాలు బి.శ్రీదేవి, మాజీ అధ్యక్షురాలు తన్నీరు ప్రమీల, మాజీ జడ్పీ కేతిరెడ్డి పద్మ లయన్స్ మెంబర్ పగిళ్ల రేణుక, ట్రైనర్స్ గుండపునేని లక్ష్మి, శ్రీరామదాసు రేణుక, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు నర్సింహారెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కీలకమైనదని ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు ఏ.నర్సింహారెడ్డి అన్నారు. అంతేగాకుండా ఉపాధ్యాయుని పాత్ర సమాజ విశ్లేషణలో విద్యార్థిని భాగస్వామిని చేయడంతోనే పరిపూర్ణమవు తుందన్నారు .పెదవీడు జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు పి.దుర్గాపసాద్ ఉద్యోగవిరమణ సందర్భంగా హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విద్యా సదస్సులో ఆయన ప్రధాన ఉపన్యాసకుడిగా పాల్గొన్నారు. ప్రజలను ఆలోచనల నుండి దూరం చేయడం ప్రభుత్వాలు ప్రధాన కర్తవ్యంగా పెట్టుకున్నాయని ,అందుకు వ్యతిరేకంగా పౌర సమాజం ముందుకు రావాలన్నారు. మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు సాంబశివరావు మాట్లాడుతూ మానవుని కేంద్రంగా ప్రపంచం పురోగమించాలని, భావవాదం దీనికి భిన్నంగా మానవ విలువల తిరోగమనం వైపు తీసుకెళుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జన విజ్ఞాన వేదిక పూర్వ అధ్యక్షులు అందే సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పినట్లుగా విద్య ప్రాధాన్యత పట్ల సమాజం అప్రమత్తం కావాలన్నారు. శాస్త్ర విజ్ఞానం పెట్టుబడితో మమేకమై అసమానతలను పెంచుతున్న విపత్కర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసారు.విజ్ఞానదర్శిని అధ్యక్షులు టీ.రమేష్ మాట్లాడుతూ మనుషులను మూఢ నమ్మకాలనుండి దూరం చేసి ,వాస్తవ ప్రపంచాన్ని అర్థం చేసుకునేలా ప్రోత్సహించే సామాజికబాధ్యతను గురువులపై ఉందన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, గోరేటి వెంకన్న మాట్లాడుతూ మానవత్వాని ముందుకు నడిపే ఏ ప్రయత్నానికైనా తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. సమాజ విశ్లేషణతో కూడిన తన పాటలతో సభను ఉర్రూతలూగించారు. ఈ సమావేశంలో సభాధ్యక్షులుగా తీపిట జిల్లా అధ్యక్షులు రామనర్సయ్య, రాష్ట్ర కౌన్సిలర్ చాలా భిక్షం. ప్ర.కా. పుప్పాల వీరన్న,రాష్ట్ర కా.తిరుపతి, ఎం.కృష్ణారెడ్డి. బదుగుల సైదులు,పుప్పాల కృష్ణమూర్తి, కాకి పరాబ్‌కుమార్, ఎం .కృష్ణారెడ్డి, జెవివి ప్రీ రమేష్‌బాబు, నాగయ్య, టి.భాస్కర్ పాల్గొన్నారు.

ప్రజలకు సేవలను అందించడానికి రాజకీయాల్లోకి వచ్చిన సర్వోత్తమ రెడ్డి

- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్
- ఘనంగా జరిగిన జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సూర్యాపేట

రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి ఉన్నత విద్యను అభ్యసించారని, క్యాపిటల్ వన్ బ్యాంకులో ఆసియాకు సీఈఓగా పనిచేశారని కానీ వాటిని వదులుకొని సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు సేవలను అందించడానికి రాజకీయాల్లోకి వచ్చారని డీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమరెడ్డి జన్మదిన వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కుటుంబం నాలుగు తరాల నుండి కాంగ్రెస్ కుటుంబం అని పేర్కొన్నారు. దామోదర్ రెడ్డి తండ్రి, అన్నయ్యలు కాంగ్రెస్‌లో పనిచేశారని, నేడు ఆయన కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి కూడ కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సర్వోత్తమరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని పలు వార్డులలో సర్వోత్తమరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నర్సయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, వేములకొండ పద్మ, కుంభం రాజేందర్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, నాగుల వాసు, గడ్డం వెంకన్న, అన్నమయ్య రాము, రుద్రంగి రవి, ఆలేటి మాణిక్యం, రావుల రాంబాబు, గండూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఈవో పోస్టులను పీఎస్ హెచ్‌ఎంలకు ఇవ్వాలి

- ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్

నవతెలంగాణ-సూర్యాపేట

ఎంపీఈఓ పోస్టులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాంకుడోతు వెంకన్న నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అసోసియేషన్ సమావేశంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వాంకుడోతు వెంకన్న నాయక్, ప్రధాన కార్యదర్శి కె మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా కె నాగయ్య, అసోసియేటేడ్ అధ్యక్షులు గోపిరెడ్డి, బింగి శ్రీనివాస్, మహిళ అసోసియేటెడ్ అధ్యక్షురాలు బి వరమ్మ, ఎం సావిత్రి, కార్యదర్శిగా ఎస్ అంజయ్య, ఎ బాలు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎస్ డి జహీర్ లతో పాటు కార్యవర్గ స భ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ పరిశీలనకు నోడల్ ఆఫీసర్లుగా నియమించాలన్నారు. రాష్ట్ర నాయకత్వం సహకారంతో జిల్లాలో మన హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమమంలో ఎస్ సీతా, వాణి, గంగరాజు, ఎం కళావతి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి



- కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కలెక్టర్ తేజాస్ నంద్‌లాల్ పవర్ అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం కొత్త బస్ స్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారని, అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. దేశంలో అత్యధిక కాలం పార్లమెంటరీ సభ్యుడుగా ఉన్న ఏకైక నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. వ్యవసాయ , రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని తెలిపారు. నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, మంచిగా చదువుకొని దేశ అభ్యున్నతకు పాటుపడాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఎలాంటి వనరులు లేని వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంచలంచలుగా ఎదుగుతూ భారత ఉప ప్రధానిగా అయ్యారని, వారిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకెళ్లాలని కోరారు. ఎస్పీ నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని, ప్రతి ఫోర్టు పోలియోలో తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్ నందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేదిక మీద జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి బిఎస్ లత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, ఎస్టి కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శంకర్ నాయక్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి నరసింహారావు, డిఎంహెచ్వో కోటాచలం, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, సూర్యాపేట మున్సిపల్ మాజీ చైర్మన్లు జుట్టుకొండ సత్యనారాయణ, అన్నపూర్ణ, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, కుల సంఘ నాయకులు మట్టపల్లి సైదులు, కోట గోపి, నెమ్మది వెంకటేశ్వర్లు, బోలెడు వినయ్, ములకలపల్లి రాములు, బుజ్జ వీరయ్య, నిమ్మల శ్రీనివాసరావు, టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీ, మహేష్, టైపిస్టు సైదులు, నాగేష, టెక్నికల్ అసిస్టెంట్, వెంకటేశ్వర్లు జూనియర్ , సీనియర్, అసిస్టెంట్ లు, అటెండర్ వెంకన్న, స్వీపర్ సోమయ్య మహిళా టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన బాబూ జగ్జీవన్ రామ్ : ఎస్పీ

సూర్యాపేట : బాబూ జగ్జీవన్ రాం భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవిత కాలం పోరాడారని ఎస్పీ నర్సింహా అన్నారు.బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో ఆయన మాట్లాడారు.భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రాం అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని అన్నారు. జగ్జీవన్?రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డిఎస్పీలు మట్టయ్య, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు,అర్ఐ నారాయణ రాజ,అర్ యస్సై లు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, మహిళా యస్సై ఝూన్సిరాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు సేవలు చిరస్మరణీయమనీ తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్‌కుమార్, జిల్లా పార్టీ కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంచెం చంద్రకాంత్, ఉపాధ్యక్షుడు వీరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు .

మున్సిపల్ కార్యాలయంలో..

డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బీహార్లోని వెనుకబడిన వర్గాల మనిషి అని ప్రజల కోసం నిరంతరం శ్రమించి బాబూజీగా ప్రసిద్ధుడయ్యాడని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ.సత్యారావు,టీపీఓ సోమయ్య ,సానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్, ఆర్వో కళ్యాణి,టీపీఎస్ శశి కుమార్, సీనియర్ ,జూనియర్ అస్సిటెంట్లు జానపాటి నాగయ్య,యండి గౌసుద్దీన్ ,ఎస్.ఎస్.ఆర్ .ప్రసాద్ ,ఏ.శ్రీను,అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని



తిరుమలగిరి...

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హఫీజ్ , దొడ్ల రమేష్, ఆంగోతు రాములు నాయక్, మార్కెట్ యార్డు సిబ్బందులు సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రామోజీ, సంతోష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : స్వాతంత్ర సమరయోధుడు కేంద్ర మాజీ మంత్రి బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ ,రెవిన్యూ ,పంచాయతీ సిబ్బంది ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : బాబుజగ్జీవన్ రామ్ 117వ జయంతిని మండల వ్యాప్తంగా17 గ్రామాలలో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.



కోదాడటౌన్...

కోదాడటౌన్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ ,సుధీర్‌లు అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, టి ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కంభంపాటి శ్రీనివాస్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్‌నయీమ్, మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, గంధం పాండు, గంధం బంగారు, పంది తిరపయ్య, కర్ల కాంతారావు, గుండెపంగు రమేష్, చీమ శ్రీనివాస్, గంధం రంగయ్య, నందిగామ ఆనంద్, కర్ల విజయరావు, ఏపూరి సత్యరాజు, ఎస్ కే బాజన్, బచ్చలకూరి నాగరాజు, భూక్య రవి నాయక్ ,ఏపూరి పర్వతాలు, మాదాసు బాబు, కర్ల విజయరావు, నాగరాజు, షాబుద్దీన్ ఖాన్ పుల్లయ్య గంధం రామకృష్ణ, కర్ల సుందర్ బాబు, గంధం జానీ, గంధం శీను, పాలడుగు సంజీవ్ పాల్గొన్నారు.

తల్లిని చంపిన తనయుడు



నవతెలంగాణ-బీబీనగర్

మద్యానికి బానిసైన కొడుకు మద్యం మత్తులోనే తల్లిని హతమార్చిన ఘటన యాదాద్రిభువనగిరిజిల్లా బీబీనగర్ మండలంలోని కొత్తతండాలో శుక్రవారం చోటుచేసుకుంది.సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రాల దండి గ్రామ రెవెన్యూ పరిధిలోని కొత్త తండాలో బానోతు మోజీ (58) ని ఆమె కుమారుడు బానోతు శ్రీను మద్యానికి బానిసై శుక్రవారం మధ్యాహ్నం డబ్బులు గురించి తల్లితో గొడవపడి ఆమెను తీవ్రంగా కొట్టడంతో దెబ్బలకు తాళలేక మోజీ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు గమనించడంతో శ్రీను పారిపోగా మోజీని ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి చనిపోయినట్లు నిర్ధారించారు.మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.నిందితున్ని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరచి రిమాండ్ చేశారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సన్నాహాక సమావేశానికి హాజరైన చింతల



నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశం శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించగా భువనగిరి జిల్లా నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈనెల 27న నిర్వహించనున్న రజతోత్సవ బహిరంగ సభకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్నగర్ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత చంద్రశేఖరరావు అధ్యక్షతన సనహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన శనివారం ఎర్రవెల్లి నివాసంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకంట్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి నల్గొండ జిల్లా ముఖ్య నేతల సమావేశం సమావేశంలో నెల 27న జరగబోయే రజతోత్సవ బహిరంగ సభకు పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గం నుండి తరలించాలని బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు.

11 నుండి 14 వరకు...

మనువాదానికి వ్యతిరేకంగా రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 11న మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి నుండి 14న డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ జయంతి వరకు మనువాదానికి వ్యతిరేకంగా 'రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామం'అనే నినాదం గ్రామగ్రామాన సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు, సదస్సుల ద్వారా ప్రచారాలను నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్యభవన్ భువనగిరిలో సీపీఐ(ఎం) భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతననిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ పదేండ్ల కాలంలో రాజ్యాంగం, రాజ్యాంగంలో ఉన్న పౌరుల హక్కులను, మత స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని , లౌకికతత్వాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసి చట్టంలో ఉన్న ముఖ్యమైన వాటిని ఎత్తివేసి మనువాదాన్ని, సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకురావాలనే నీచమైన ఆలోచనలను బీజేపీ చేస్తున్నదన్నారు. విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు



తిరగబడాలని పిలుపునిచ్చారు.ఎంతో చరిత్రగల్ల భారతదేశం భిన్నమతాలకు, భిన్నసంస్కృతులకు నిలయంగా ఉన్నదని ఆనాడు మహాత్మజ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ లాంటి మహానుభావులు కులవివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా అందరూ సమాన హక్కులను పొందాలని, అందరికీ రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వం రావాలని అనేక ఉద్యమాలు చేశారన్నారు.చట్టాలు కూడా తీసుకొచ్చారని, రాజ్యాంగాన్ని రూపొందించారని అలాంటి మహానుభావుల స్ఫూర్తిని వారు తీసుకొచ్చిన చట్టాలను మతోన్మాద మనువాదబీజేపీ మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలపైన, వారు తిని తిండిపైన, సంస్కృతి పైన, కల్చరల్ పైన దాడులు నిర్వహిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు ఈ విధానాలను గ్రామీణ స్థాయి ప్రజలదాకా తీసుకపోయి వాటిని ఎండగట్టి భారత రాజ్యాంగ స్ఫూర్తిని కిందిదాకా తెలియజేయడానికి మహానుభావుల యొక్క జయంతీల సందర్భంగా వాడవాడనా ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. అనంతరం సీపీఐ(ఎం) భువనగిరి మండల పూర్వపు కార్యదర్శి, ఐలూ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి, అనాజిపురం గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లెపల్లి కుమార్, భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి లీల, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, మధ్యపురం బాలనర్సింహ, కళ్లెం లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

చత్తీస్‌ఘడ్‌లో ఆపరేషన్ కగారును నిలిపివేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

చత్తీస్గడ్ రాష్ట్రంలో వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని ఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో శనివారం వైఎస్ఎన్ గార్డెన్‌లో చత్తీష్‌గడ్‌లో ఆదివాసి ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.రౌండ్ టేబుల్ సమావేశానికి ఆ పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి ఆర్. జనార్ధన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవినీ, అడవిలోని సహజ సంపదలను రక్షించు కునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటంపై క్రూర



మారణకాండను కేంద్రంలోని నరేంద్రమోడీ బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ప్రయోగిస్తుందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థల నుండి అడవులను ఆ అడవులలోని అపారమైన సహజ సంపదలను, ఖనిజ నిక్షేపాలను,వనరులను పరిరక్షించడం కోసమే ఆదివాసి, గిరిజన, అడవిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు పోరాడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ (ఎం.ఎల్), ప్రజా సంఘాలు, తెలంగాణ ప్రజా ఫ్రంట్, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు, విద్యార్థి యువకులు,మహిళలు, రైతు.కూలీ సంఘాలకు చెందిన నాయకులు మంగ నరసింహులు, చెక్క వెంకటేష్, కళ్లెపు అడవయ్య, బేజాడి కుమార్, కడకంచి కిష్టయ్య, పూల నాగయ్య, ఎం.డీ.కురుషీద్ పాష, యేలుగల కుమారస్వామి,ఆర్.సీత, బైరి విశ్వనాథం,చింతకింది వెంకటేష్, పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, మామిడాల సోమయ్య, మామిడాల బాల మల్లేష్, కాశపాక మహేష్, చిన్నయ్య, గంగ దారి శ్రావణ్,పోతుగంటి సంపత్, మురిగాడి చంద్రశేఖర్, దాసి శంకర్, ఇక్కిరి శ్రీనివాస్, బోలగాని సత్యనారాయణ, కళ్లెం కృష్ణ, మారుజోడు సిద్దేశ్వర్, మంచన మల్లేష్, సిరిగిరి స్వామి, ఉపేందర్, కూళ్ళ సిద్దులు, ఎం.డీ.ఎగ్బాల్,గుండు మహేందర్, గుండు మధుసూదన్, తమ్మడి అంజయ్య, ఆర్.ఉదయ్, శికిలం కుమారస్వామి, సుంచు రాములు, కొంగరి సాయిరాం, పురుమ చంద్రయ్య,పంజాల మురళి, చిరుబోయిన కొమరయ్య, వంగాల నర్సింహారెడ్డి కొమ్మిడి గోపాల్‌రెడ్డి, కుర్రి మార్కండేయ, తలారి వెంకటేష్, పురిమిండ్ల బాబు, ఓరుగంటి మైసయ్య, కుండే బీరు మల్లయ్య, బుడిగే లక్ష్మయ్య,నమిలే అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి



- రజక వృత్తిదారులసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేశ్

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

50 ఏండ్లు నిండిన రజక వృత్తిదారులకు పెన్షన్ సౌకర్యాన్ని ప్రభుత్వాన్ని కల్పించాలని రజకవృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ రజక సంఘం కార్యాలయంలో రజక సంఘ అధ్యక్షులు ఎలిమినేటిమురళీకృష్ణ అధ్యక్షతన సంయుక్తసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకవృత్తిదారులకు రూ.10 లక్షల రుణాలివ్వాలని కోరారు. ఎన్నికలకు ముందు రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అమలుచేయాలనిడిమాండ్ చేశారు.గ్రామీణవృత్తులలో రజక వృత్తి ముఖ్యమైనదని,రజకవృత్తిని లాండ్రీ వాషింగ్ ఐరన్లాంటివనులలో ఆధునాతన సంతరించు కున్నాయన్నారు. ఈ వృత్తిలోకి అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించి వేలకోట్లరూపాయలు ఆర్జిస్తున్నాయన్నారు.తరతరాలుగా వృత్తిని నమ్ముకుని జీవించే రజకులు అనేకమంది పేదరికంలోనే మగ్గుతున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ రుణాలు అందజేసి రజకుల అభివృద్ధికి తోడ్పడాలన్నారు.జీవో నెంబర్ 102 ప్రకారం ప్రభుత్వ దవఖానాలు ,గురుకుల పాఠశాలలో ,పోలీస్ బెటాలియన్, వివిధ దేవస్థానాలో, ప్రభుత్వ గృహాల్లో వృత్తి పనిని కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీలకు ఇవ్వాలని,రజక ఫెడరేషన్ తగిన నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు ఎలిమినేటి నగేష్ మాజీ అధ్యక్షులు వెల్మకన్నె సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి పైల ప్రశాంత్,సభ్యులు ఎలిమినేటి ఎలేందర్, ఎలిమినేటి రామస్వామి,ఎలిమినేటి యాదయ్య,పోతుగంటి ఉప్పలయ్య, ఎలిమినేటి నరేష్ ,వెల్మకని ప్రశాంతు, భారతమ్మ,లక్ష్మి ,బాసానిరాములు, అండమ్మ, వెల్మకన్నె స్వామి తదితరులు పాల్గొన్నారు.

పండిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దు

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని తుంగతుర్తి శాసన సభ్యులు ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అడ్డగూడూర్, చౌళ్ల రామారం లో మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో వరిధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. వరి ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300, సన్న వరి ధాన్యం పండించిన రైతులకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి, అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మెన్ కొప్పులనిరంజన్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు, ఏవో పాండురంగాచారి, ఏఈఓ దయాకర్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు చిత్తలూరుసోమన్న, బాలెంలవిద్యాసాగర్, కాంగ్రెస్‌నాయకులు ఇటికాల చిరంజీవి,బాలెంల సురేష్, మందుల సోమన్న, మంటిపల్లి గంగయ్య, ఆసర్ల బీరుమల్లు, గంగరాజు, నాగరాజు, శ్రీను, లింగమల్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దాసరి వీరలక్ష్మి, పసునూరి లక్ష్మి, సుజాత,స్వప్న పాల్గొన్నారు.





సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ జిల్లానాయకులు పకీర్ కొండల్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్ర శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు సల్ల పాండు, దోనగిరి వేణు,నితిన్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర మహేష్, శ్రీనివాస్, వినయ్, మహేష్,నరసింహ, చిన్న అంజయ్య, జంగయ్య ,మల్లేశం,జహంగీర్, శివ ,రమేష్,వంశీ, అఖిల్, రేషన్ షాపు డీలర్ మంజుల,గ్రామస్తులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు



నవతెలంగాణ-రాజపేట

హెచ్‌సీయూ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామమని, దుందుడుకు చర్యలకు పాల్పడుతున్న రేవంత్ సర్కార్‌కు చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రాజపేటలో ఆయన విలేకర్లతో మాట్లా డారు. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినప్పుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభపరిణామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగానికి చట్టానికి అతీతంగా పనిచేస్తుందని ఇప్పటికైనా తమ మొండి వైఖర్ని వీడి అక్కడి జీవవైవిధ్యాన్ని కాపాడాలన్నారు.హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడానికి ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, అధ్యాపకులకు, పర్యావరణ పరిరక్షణ సంఘాలకు మద్దతు తెలిపిన రాజకీయ పక్షాలకు, తెలంగాణ సమాజానికి అభినందనలు తెలిపారు.

శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం మూలవిరాట్‌లకు పంచామృత అభిషేకాలు, గణపతిపూజ, స్వస్తిపుణ్యవచనం, నవగ్రహ మంటపారాధన, ధ్వజారోహణ కార్యక్రమాలు వేదపండితులతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయకమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, వర్కాల వెన్నెల రవిగౌడ్, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహ, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మొగుదాల రమేశ్‌గౌడ్, సుర్వి నర్సింహగౌడ్, మంచికంటి భాస్కర్‌గుప్త, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, దాచేపల్లి ప్రకాశ్, ఎంఎస్.గౌడ్, తాడూరి పరమేశ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్‌రామ్ కృషి



భువనగిరిలో..

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి

సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రిన్స్‌కార్నర్ వద్ద నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా, కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ సంఘ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడన్నారు.మాజీ ఉప ప్రధాన మంత్రి గా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేశారు.ఆయన జీవితం నుండి.నేటి యువత ప్రేరణ పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు



చౌటుప్పల్‌లో..

కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అవేజ్ చిస్తి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎస్సీ కులాల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం,మాజీ మున్సిపల్‌చైర్మెన్లు, వైస్ చైర్మెన్, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డీఈఈ సంఘం వెంకటేశ్వర్లు ,జిల్లా అధ్యక్షులు ఎమ్మార్ రవీందర్, సెక్రెటరీ బోట్ల రాజేశ్వర్, డివిజన్ నాయకులు,విద్యుత్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా కేంద్రంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ ,మున్సిపల్ మాజీ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు కొల్లూరి రాజు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు పడిగల ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు వడిచర్ల కృష్ణ, కూర వెంకటేశం,గంగా, మహమ్మద్ జలీల్, గ్రంథాలయ సిబ్బంది జి.రాజ్యలక్ష్మి, నీలం శ్రీనివాస్, కావ్య, లక్ష్మమ్మ పాల్గొన్నారు.భువనగిరి పట్టణంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీయోద్దీన్, గౌరీ, సీనియర్ నాయకులు శెట్టి బాలయ్యయాదవ్, ఎస్సీ విభాగం కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, బుగ్గ మైసయ్య కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్, మొగుళ్ళ లక్ష్మయ్య, రమేష్, పిట్టల బాలరాజ్ పాల్గొన్నారు.

అదేవిధంగా చట్టాల అమలు, ప్రభుత్వ విద్యతోనే సామాజిక న్యాయం జరుగుతుందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముక్కర్ల యాదయ్య మెతుకు సైదులు తెలిపారు.భువనగిరి పట్టణంలో ఆ సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వారు పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాచారి, మమత, కోశాధికారి ముత్యాలు, జిల్లా కార్యదర్శులు స్వామి, రాజగోపాల్, సుధర్మారెడ్డి, శ్రీనివాస్, రవికుమార్, వెంకటిరెడ్డి, జీవి రమణారావు, శ్రీదేవి, కరుణాకర్, బాలయ్య, అనిల్‌కుమార్ ,రవి పాల్గొన్నారు.

అదేవిధంగా సామాజిక విప్లవకారుడు అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని ప తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నం పట్ల కృష్ణ పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు వైస్‌చైర్మెన్ చింతల కృష్ణయ్య, బీఆర్ఎస్ భువనగిరి పట్ట, మండల అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్,జనగాం పాండు, బీఆర్ఎస్ పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నీల ఓం ప్రకాష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య నాయకులు ఇట్టబోయిన గోపాల్,ఎనబోయిన జహంగీర్, తుమ్మల పాండు, కుశంగల రాజు, ర్యాకల శ్రీనివాస్,కంచి మల్లయ్య పాల్గొన్నారు.

భువనగిరిటౌన్: మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండుగోని రామచంద్రంగౌడ్, పాల్గొన్నారు.

రామన్నపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి తహసీల్దార్ లాల్‌బహదూర్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

మండలకేంద్రంలోని సుభాస్‌సెంటర్‌లో కాంగ్రెస్ పట్టణ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు జింకల ప్రభాకర్, జెల్ల వెంకటేష్, ఎండి అక్రమ్, రామిణి రమేష్, మహమ్మద్ నాసర్, కేశవ దాస్ వెంకటేష్, కొత్తపల్లి అబ్రహం కుమార్, సాల్వేర్ లింగం, గరిక సత్యనారాయణ, బొడ్డు సురేందర్ రావు, కోట సుధాకర్, గురుకు శివ, పున్న అమరేందర్, కొమ్ము శేఖర్, బొడ్డు శంకరయ్య, మహమ్మద్ మహబూబాబాద్ అలీ, మీర్జా ఖదీర్ బేగ్ పాల్గొన్నారు.

ఆదిజాంబవ యువజన సంఘం ఆధ్వర్యంలో...

మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆది జాంబవ యువజన సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిజాంబవ యువజన సంఘం అధ్యక్షులు సండ్ర లింగయ్య,



భువనగిరిలో..

ఉపాధ్యక్షులు తలారి శేఖర్, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి (బర్ల)రవి, సహాయ కార్యదర్శి జింక లింగయ్య, సభ్యులు నకిరేకంటి మహేష్, కోరబోయిన నరసింహ, చేగూరి ముత్యాలు, గూని రాజు, సండ్ల గణేష్, కందాల అంజయ్య, తలారి ఇస్తారి, బర్ల ఊశయ్య, కాత్రేగు బాలనర్సింహ, బర్ల బాబురావు, తలారి నరసింహ, కురుమ నరసింహ, సండ్ల ఇస్తారి, కోరబోయిన చిన్నభిక్షం, జుంపాల మల్లేష్, తలారి లింగయ్య, గణేష్, వెంకటేష్, స్వామి, కిరణ్, మహేందర్, సురేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జోజి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిత్తలూరు సోమన్న, బాలెంల విద్యాసాగర్,ఇటికాల చిరంజీవి, బొమ్మగాని లక్ష్మయ్య, బాలంల సురేష్, బాలెంల జనార్దన్, నాగరాజు, శ్రీను, లింగమల్లు, సోమన్న పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం : మండలకేంద్రంలోని మోత్కూర్-భువనగిరి ప్రధాన రహదారి వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇంద్రనగర్ కాలనీలో యువకుల ఆధ్వర్యంలో మండలంలోని పల్లెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలోబాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నల్లచంద్రస్వామి, నాయకులు మందుల లింగస్వామి, గట్టు శేఖర్, చంద్రయ్య బాలరాజు, యువకులు కానుగుంట్ల యాదగిరి, కూరెళ్ళ అనిల్, గట్టు జ్ఞానేశ్వర్, దశరథ, రాజు గ్రామపంచాయతీ సిబ్బంది సోముల స్వామి, యాదయ్య, జానయ్య, పుష్పమ్మ, శంకరమ్మ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : మండలకేంద్రంతో పాటు పొద్దుటూరు, వేములకొండ గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు, చిత్రపటాలకు సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల నాయకులు సిర్పంగి స్వామి, దుబ్బ దానయ్య, సాయిని యాదగిరి,సంగిశెట్టి క్రిస్టఫర్, శీలం స్వామి,రాపోలు పవన్ కుమార్,బట్టు ఎల్లయ్య,పల్లెర్ల రామచందర్, కూచిమల్ల నగేష్,సలిగంజి బిక్షపతి, జోగు అంజయ్య,నానచర్ల రమేష్,కొండూరు సత్తయ్య, పోలేపాక మత్స్యగిరి, సుద్దాల సాయికుమార్, సలబద్రి మహేందర్,కాడిగళ్ళ లింగయ్య పాల్గొన్నారు.

రాజపేట: రాజపేట పట్టణ, మండలంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, కో-ఆపరేటివ్ డైరెక్టర్ భాగ్యరామ్ రెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు చెవిటి బాబు, మన్నె కిష్టయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరు శ్రావణ్, గ్రామ బిజెపి అధ్యక్షుడు మునిగంటి వెంకటేశం తదితరు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్,తాజా మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి రచ్చ నర్సింలు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కలకుంట్ల కొమురయ్య, పోచయ్య, చల్లూరి చిన్న పోచయ్య, కలకుంట్ల సంపత్, కటకం నాగభూషణ్, కలకుంట్ల అరుణ్, కలకుంట్ల ప్రేమ్ కుమార్, కలకుంట్ల భరత్, కలకుంట్ల, చింటూ కలకుంట్ల సంపత్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడారు. నేటి యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, నాయకులు కందాల రవీందర్‌రెడ్డి, చీరిక సంజీవరెడ్డి, బోదాసు నరేష్, బోయ యాదయ్య పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. చౌటుప్పల్ కోర్టులో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్‌ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయకార్యదర్శి జెల్ల రమేష్, నూతన అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, కార్యవర్గ సభ్యులు ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా, న్యాయవాదులు నాగరాజు, పరమేశ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశం పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ యువజన సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్.స్వామి, రత్నాకర్ , నరేష్, ప్రభాకర్, సురేష్, సిద్దులు, జి.మల్లేష్, ఎం.కృష్ణ, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో..



అలరించిన వివేకానందాస్ విద్యార్థులు

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ 25వ వార్షికోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన జానపద, ప్రేరణాత్మక, సంస్కృతీసాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రదర్శించిన నృత్యప్రదర్శన విద్యార్థుల తల్లిదండ్రులను, అతిథులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం కేతేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తిరుగుడు మమత మాట్లాడుతూ సమాజంలో పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ విద్య ఉంటే అన్ని రంగాలలో రాణించవచ్చునన్నారు.చదువుకు మించిన ఆస్తి లేదని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా వింటూ మంచి విలువలతో మెలగాలని, తల్లిదండ్రులు పిల్లల పట్ల అతిగారాభం చేస్తే పిల్లలకు నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ అస్మమల్లేష్, నాగరాజు, ముత్యాలు, విద్యాసాగర్, జోసెఫ్, సుధారాణి, అనిత, సునీత, విజయ, భార్గవి, సరిత, రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చేపూరి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం యాదగిరి, సురేష్, వెంకటేష్, భిక్షపతి, ప్రభాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేకాధికారుల పాలనలో పడకేసిన పారిశుధ్యం

పట్టించుకోని పై స్థాయి అధికారులు

నవతెలంగాణ-చింతపల్లి

ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చింతపల్లి మండలంలో మొత్తం 34 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ అన్ని గ్రామాలకు స్పెషల్ అధికారులు గెజిటెడ్ అధికారులు ఉన్నప్పటికీ ఏ ఒక్క స్పెషల్ అధికారి కూడా గ్రామాల్లో పర్యవేక్షణ లేదని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్పెషల్ అధికారులు వచ్చి కనీసం పర్యవేక్షణ చేస్తారన్న ఆలోచన కూడా చేయటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద గ్రామ పంచాయతీ అయినా కురుమేడు, చింతపల్లి వింజమూరు, మల్లారెడ్డిపల్లి, గోడుకొండ్ల, వర్కాల, గడియ గౌరారం, నసర్లపల్లి, నేల్వలపల్లి, తక్కలపల్లి , గ్రామాల పరిస్థితి అధ్వానంగా తయారైందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వీటన్నిటికి భిన్నంగా కురుమేడు గ్రామంలో నీటి సమస్య అయినా, పారిశుద్ధ పనులైన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని కురుమేడు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కురుమేడు గ్రామం పెద్ద గ్రామపంచాయతీ అయినప్పటికీ పక్క గ్రామంలో పండగలకు మాత్రం ట్రాక్టర్‌ను పంపిస్తారు కానీ, తడి పొడి చెత్త వేయడానికి ఎందుకు పంపడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గత గురువారం డి ఎల్‌పిఓ అధికారి వచ్చి తూతువంతంగా పర్యవేక్షణ చేసి పారిశుధ్యం పట్ల,నీటి సమస్య పట్ల, అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినప్పటికీ అధికారులు మాత్రం గ్రామాల్లో పర్యటించడంలేదంటున్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీలో 6 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్మికులు, ప్రతిరోజు వార్డులల్లో మురికి కాలువలు పర్యవేక్షించి, చెత్తతో మూసుకుపోయిన మురికి కాలనీ శుభ్రం చేసి, 12 గంటల వరకు రిపోర్ట్ అందజేయాలని తెలిసిన పంచాయతీ కార్యదర్శులు మాత్రం వీటికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని, ఎక్కువగా మాట్లాడితే ట్రాక్టర్లో డీజిల్ లేదు, ఎవరి ఇంటి చెత్త వారే శుభ్రం చేసుకుని వారే భద్రపరచుకోవాలని మాట్లాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కురుమేడ్ గేట్ లోనే షాప్ యజమానులు చెత్త ఎప్పటికప్పుడు తీసుకపోవాలని సూచించగా, మీరు డీజిల్ పోయిస్తారా , లేకపోతే డబ్బులు ఇస్తారా... అని



సిబ్బంది అడగడం చాలా విడ్డూరంగా ఉందని వారు అంటున్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ గ్రామానికి సరిపోతుందని కార్యదర్శి అనడం ఏంటని వారంటున్నారు. వారానికి ఒకసారి మాత్రమే గ్రామపంచాయతీ ట్రాక్టర్ వస్తుంది. అప్పటివరకు మీ ఇష్టం చెత్త వేస్తే వేయండి,లేకపోతే లేదు... అని అంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

వారంలో మూడుసార్లు కురుమేడు గేటు దగ్గరికి వచ్చి గ్రామపంచాయతీ ట్రాక్టర్ సిబ్బంది షాపు యజమానుల వద్ద ఉన్న చెత్తను తీసుకొని పోవాలని, షాప్ యజమానులు కోరుతున్నారు. షాపు టాక్సీలు చెల్లించి, ఏ చిన్న గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు జరిగినా ముందుగా షాప్ యజమానుల దగ్గరికి వచ్చి వసూలు చేసుకుంటారని. షాపులోని చెత్త వేయాలంటే గ్రామానికి సరిపోతుంది కురుమేడ్ గేట్ కాడికి రాదనడం విడ్డూరంగా ఉందని. పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపి తక్షణమే చర్య తీసుకోవాలని. షాప్ యజమానులు కోరుతున్నారు.

వారానికి ఒక్కసారైనా చెత్తి వేసుకపోవాలి
జెల్లా అనుష, షాప్ యజమాని

అసలు కురుమేడ్ గేటు ఏ గ్రామ పంచాయతీకి చెందింది. కురుమేడు గేటు ఎందుకు మూడు ముక్కలైంది. ఒక షాప్ దగ్గర చెత్త వేసుకో పోయి ఇంకో షాప్ దగ్గర ఎందుకు చెత్త వేసుకోవడం లేదు, కిరాయికి ఉన్న తర్వాత షాపుల దగ్గర చెత్త పేరుకుపోవడంతో పక్క షాపు వాళ్లు దుర్వాసన వస్తుందని షాపు కాళీ చేయమని చెప్తున్నారు. వారానికి ఒక్కసారైనా చెత్త వేసుకుపోవాలి.

అసలు మా షాపులు ఎటువైపు
కిరణ్ ,కూల్ డ్రింక్ షాప్ యజమాని

కురుమేడు గేటు గత ఐదు సంవత్సరాల క్రితం షాపుల దగ్గరికి ఏ ఒక్క ట్రాక్టర్ వచ్చినా చెత్త వేసుకపోయే వారు. ఇప్పుడు మాత్రం మా గ్రామ పంచాయతీకి రాదు అని కొర్రీలు పెడుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలి

గ్రామపంచాయతీ సిబ్బందికి ఎవరు డబ్బులు ఇవ్వకూడదు.
తహసీల్దార్ చింతపల్లి స్పెషల్ అధికారి

చెత్త వేయడానికి వచ్చిన ట్రాక్టర్ శుభ్రం చేసే కార్మికులకు చెత్తను శుభ్రం చేయడానికి వచ్చిన పారిశుద్ధ కార్మికులకు ఎవరుకూడా డబ్బులు ఇవ్వొద్దు. బలవంతంగా ఎవరైనా వసూలు చేస్తే వారిపై చర్య తీసుకుంటామం.

వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

- నాయకులు,అధికారులు అలర్ట్‌గా ఉండాలి
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

తాగునీటి సమస్య రాకుండా అధికారులు, నాయకులు కలిసి పనిచేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచించారు.శనివారం మునుగోడు క్యాంప్ ఆఫీసులో నీటిపారుదల శాఖ అధికారులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు అలా దృష్టికి వచ్చిందన్నారు.భగీరథ నీళ్ళు,స్థానిక బోరు నీళ్లను ట్యాంకుల్లో కలపొద్దన్నారు.ఇప్పటినుండి మిషన్ భగీరథ నీటికి ప్రత్యేక ట్యాంకు,ప్రత్యేక పైపులైను ద్వారానే నీటిని సరఫరా చేయాలన్నారు.ప్రపంచంలోనే మునుగోడు అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం.శుద్ధి చేసిన త్రాగునీరు ప్రతి ఒక్కరికి అందేలా శాశ్వతపరిష్కారం చూపాలన్నారు.ఈ విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దన్నారు.ప్రతి వ్యక్తికి 100 లీటర్ల నుండి 150 లీటర్ల నీటి సరఫరా పెంచేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు.దీనికోసం భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నీటి వనరుల లభ్యత పెంపు, పంపుల కెపాసిటీ,అదనపు ట్యాంకులు, పైపులైన్ల నిర్మాణం కోసం ప్రపోసల్స్ తయారు చేయాలన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రత్యేకంగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడానికి ఇంట్రా పైప్‌లైన్‌ను నిర్మించుకోవాలని వీటికి కావాల్సిన ప్రపోజల్స్‌ను తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.మిషన్ భగీరథలో బోర్ నీళ్ల కలవకుండా చూసే బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శులదేనన్నారు.ఈ మేరకు యాదాద్రి,నల్గొండ జిల్లాల పంచాయతీ అధికారులకు(డీపీఓలకు) ఫోన్ చేసి చెప్పారు.ఈ వేసవిలో తాగునీటి కొరతను అధిగమించడానికి ప్రతి మండలంలో అవసరమైన చోట బోర్లు వేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా మిషన్ భగీరథ ఎస్ఈ నాగేశ్వరరావు, యాదాద్రి జిల్లా ఎస్ఈ కృష్ణయ్య,మిషన్ భగీరథ ఈఈలు, డీఈలు, ఏఈలు, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో అగ్నిప్రమాదం

- తప్పిన పెను ప్రమాదం
- పక్కనే పెట్రోల్ బంక్... స్పందించిన పోలీసులు ఫైర్స్ సిబ్బంది...
- కాలిపోయిన కార్లు, ద్విచక్ర వాహనాలు...
- పోలీస్ అధికారుల నిర్లక్ష్యమే కారణమా...?



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పక్కనే పెట్రోల్ బంకు ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని పట్టణ ప్రజల పేర్కొంటున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... స్టేషన్ పక్కన బయట వ్యక్తులు చెత్తను తగలబెడుతున్న క్రమంలో స్టేషన్‌లో సీజ్ చేసిన కార్లకు చెత్త నుండి గాలికి వచ్చిన నిప్పురవ్వలతో కార్లకు అంటుకోవడంతో కార్లకు మంటలు చెలరేగి కాలిపోయాయి. ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. స్పందించిన పోలీసులు, ఫైర్ సిబ్బందితో మంటలను ఆర్పివేశారు.కానీ అప్పటికే వాహనాలు కాలిపోయాయి. చీమ చిటుకుమ అంటేనే స్పందించే పోలీసు అధికారులు స్టేషన్ పక్కనే అంత పెద్ద ఎత్తున మంటలు చెలరేగుతున్నప్పుడు, పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహించడంతోనే వాహనాలు కాలిపోయాయని పట్టణ ప్రజల పేర్కొంటున్నారు.



సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో ఆయన ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి లబ్ధిదారు మేడి అరుణ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, అయితే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలనుసైతం అమలు చేస్తున్నదని, ఉచిత బస్సు, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని, త్వరలోనే రాజీవ్ యువశక్తి పథకం కింద నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కింద నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ఇవ్వనున్నమన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని, కులమతాలకు అతీతంగా అందరూ మంచి చదువులు చదువుకోవాలని యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. ఆదివారం నిర్వహించనున్న శ్రీరామనవమి సందర్భంగా ఆయన రాష్ట్ర, జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నార్కెట్ పల్లి తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణవేణి హై స్కూల్ లో తల్లిదండ్రుల పాదపూజ మహోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం లోని శ్రీకృష్ణవేణి హై స్కూల్‌లో శనివారం తల్లిదండ్రులకు పాదపూజ మహోత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ వనజీవి రామయ్య ముఖ్యఅతిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులను ప్రత్యక్ష దైవాలని వారిని గౌరవించడం విద్యార్థి దశలోనే నేర్పిస్తున్నటువంటి పాఠశాల యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తరగతులు నిర్వహించి ప్రతి సంవత్సరం పాదపూజ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో మన ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలు మానవత్వ విలువలు తల్లిదండ్రుల పట్ల పెద్దలపట్ల గౌరవ మర్యాదలతో నడుచుకునే విధంగా ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగా , జీవించే జీవన విధానాన్ని నేర్పించడానికి ఆచార్య రమేష్ గురూజీ నిర్విరామంగా కృషి చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి డాక్టర్ కోడి శ్రీనివాసులు నూనె సుదర్శన్ జబ్బు వెంకటేష్ విశిష్ట అతిథులుగా వచ్చి తల్లిదండ్రులను విద్యార్థులను ఆశీర్వదించారు. వారిని పాఠశాల చైర్మన్ మట్టా సబిత పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. విద్యార్థిని పట్ల లింగయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రగ్స్,గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ నిర్మూలించాలని

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



యువత డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యామోహాలకు బానిసలై జీవితాలను బలి చేసుకుంటున్నారని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ అన్నారు.శనివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ సమరభేరియాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు.యువత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన సమయంలో రకరకాల పేడ ధోరణలతో జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.ఈ సమయంలో డీవైఎఫ్ఐ, యువజన సంఘం గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలించాలనిడీవైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లి మధుకృష్ణ ఆధ్వర్యంలో సైకిల్‌యాత్ర నిర్వహించడం యువతను చైతన్యపరిచేందుకు ఉపయోగపడుతుందన్నారు.సమరబేరి సైకిల్ యాత్ర కార్యక్రమానికి పోలీస్ వ్యవస్థ కూడా సహకరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోధస్ నరేష్, ఏఎస్ఐ యాదవరెడ్డి, నాయకులు గండని లక్ష్మీపతి, నత్తి నరేష్, దాసరి ప్రకాష్, యానాల రాజశేఖర్‌రెడ్డి, ఎలకరాజు మహేష్, బొమ్మకంటి వెంకన్న, మల్కాపురం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

నవతెలంగాణ - చండూరు



స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, దళిత జాతి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం మాదిగ సంఘాల నాయకుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐక్య వేదిక కో-ఆర్డినేటర్ అన్నెపర్తి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, రాష్ట్ర దళిత నాయకులు అన్నెపర్తి శేఖర్, మాదిగ జెఏసి రాష్ట్ర నాయకులు కురుపాటి సుదర్శన్ ముఖ్య అతిథులుగా పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఇరిగి ఆంజనేయులు, ఇరిగి దుర్గా ప్రసాద్, ఇరిగి లక్ష్మయ్య, ఆకారపు యేసు, ఇరిగి శంకర్, అన్నెపర్తి వెంకటేశం, ఇరిగి చరణ్, తరి సురేష్, ఇరిగి రామకృష్ణ, పెరిక శంకర్, ఎల్వర్తి జగన్, గంటెకంపు అశోక్, ఇరిగి ప్రశాంత్, బుషిపాక శంకర్, మొండికత్తి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు స్వాగతం

నవతెలంగాణ-భువనగిరి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వలిగొండలో నిర్వహించిన కార్యక్రమం వెళ్తున్న సందర్భంలో భువనగిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మెన్ జడల అమరేందర్‌గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతల కృష్ణయ్య, బీఆర్ఎస్ భువనగిరి పట్టణ,మండల అధ్యక్షులు ఏవీ.కిరణ్‌కుమార్, జనగాం పాండు ,బీఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నీల ఓంప్రకాష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, నాయకులు ఇట్టబోయిన గోపాల్, ఎనబోయిన జహంగీర్ పాల్గొన్నారు.

ట్రెండింగ్ స్టార్‌గా ఎదుగుతున్న చిన్నారి రిషి భార్గవ్

పుష్ప గెటప్ తో క్రేజ్
పలు గెటప్స్ తో రీల్స్

నవతెలంగాణ-సూర్యాపేట

సమకాలీన యూత్‌లో టాలెంట్‌కు హద్దులుండవు అన్నది మరోసారి నిరూపించాడు చిన్నారి నటుడు నకిరికంటి రిషి భార్గవ్. గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన నకిరికంటి వీరబాబు, అఖిల దంపతుల కుమారుడైన రిషి చిన్నప్పటి నుంచే పలు రకాల వినూత్న





కార్యక్రమాలు నిర్వహించేవాడు.వృత్తి రీత్యా రిషి తల్లిదండ్రులు సూర్యాపేటలోని రాజీవ్ నగర్ లో నివాసముండే స్థిరపడ్డారు. ప్రస్తుతం ఎనిమిదో తరగతిలో చదువుతున్న రిషి నటనలో చూపిస్తున్న ప్రతిభతో నెటిజన్లను ఆశ్చర్యపరుస్తున్నాడు.ప్రముఖ హీరోల గెటప్స్‌ను తాను స్వయంగా తయారుచేసుకుని, యాక్టింగ్‌లో ఒదిగిపోయే విధానం అందరినీ ఆకట్టుకుంటోంది. పుష్ప 2 చిత్రంలోని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గెటప్‌ను పాటించడంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రిషి, బలగం, విరుపాక్షి, కేజీఎఫ్, డాన్ వంటి హిట్ చిత్రాల్లోని పాత్రలను కూడా తనదైన శైలిలో మలిచాడు. ఇది ఆయన నటనపై ఉన్న మక్కువను, శ్రమను చాటిచెబుతోంది. ఒకవైపు చదువుని కొనసాగిస్తూనే, మరోవైపు యాక్టింగ్ పట్ల అభిరుచి కలిగి ఉన్న రిషి, తాను రూపొందించిన వీడియోలను ఇన్‌స్టాగ్రామ్, యూ ట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ చేస్తూ అభిమానులను విభిన్న గెటప్స్‌తో అలరిస్తున్నాడు. వీడియోల ఎడిటింగ్ కూడా తానే చేస్తుండటం విశేషం.టోనీ, వికాస్, సోను, సిద్దు, రాజేష్, చరణ్, నాని వంటి స్నేహితుల మద్దతుతో రిషి తన టాలెంట్‌ను మరింత పదిలంగా అందించగలుగుతున్నాడు.రిషి భార్గవ్ చూపిస్తున్న నైపుణ్యం,డెడికేషన్ చిన్న వయసులోనే పెద్దల మాదిరిగా ప్రొఫెషనల్‌గా ఉండటం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఒక్కో గెటప్ కోసం గంటల తరబడి ఆ పరిశోధన చేస్తూ, ముఖాన్ని మేకప్ ద్వారా పూర్తిగా మారుస్తూ, ఆ పాత్రలో ఒదిగిపోయే విధానం అతనిలో ఉన్న ప్యాషన్‌ను స్పష్టంగా తెలిపుతోంది. సాధారణంగా ఈ వయసులో పిల్లలు ఆటలతో మమేకమై ఉంటారు. కానీ రిషి మాత్రం సోషల్ మీడియా వేదికగా తన టాలెంట్‌ను ప్రపంచానికి చూపించేందుకు పట్టుదలతో పని చేస్తూ, నెమ్మదిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నాడు. స్కూల్‌లో కూడా తన క్రమశిక్షణ, సృజనాత్మకతతో ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంటున్నాడు.పుట్టిన గ్రామమైన రంగాపురంతో పాటు సూర్యాపేటలో రిషి పేరు ఇప్పుడు ప్రతి గల్లీలో వినిపిస్తోంది. ప్రతి రీల్ చూసే వ్యక్తి "ఇతను భవిష్యత్తులో ఒక మంచి నటుడవుతాడు" అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక ముందు ముందు మరిన్ని షార్ట్ ఫిల్మ్, వెబ్ సిరీస్‌లు, చిన్న సినిమాల్లో అవకాశాలు రావచ్చు. పిల్లల టాలెంట్‌ను గుర్తించి, ఆదరించేలా కుటుంబసభ్యులు, స్నేహితులు చేస్తున్న ప్రోత్సాహం అభినందనీయం. ఓ చిన్నారి గెటప్స్, నటనతోనే కాదు, తన కృషితో సరికొత్తగా ఎదుగుతూ, ప్రేరణగా నిలుస్తున్న రిషి భార్గవ్‌కి మరిన్ని విజయాలు కోరి, అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉంది. రేపటి రోజు మనం వెండితెరపై చూసే ఒక సత్తా ఉన్న నటుడికి ఇది చిన్న ఆరంభం మాత్రమే అని చెప్పవచ్చు. తల్లిదండ్రులు ప్రోత్సాహంతో చిన్న వయసులోనే డిజిటల్ ప్రపంచంలో అడుగుపెట్టిన ఈ బాల నటుడు, భవిష్యత్‌లో ఒక గొప్ప ఆర్టిస్టుగా ఎదగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి చిత్రపటానికి హుజూర్‌నగర్ పట్టణ హరిజనవాడ జాషువా నగర్‌లోని కాలనీవాసులు, పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమైనదన్నారు.ఇది బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.వారికి ఈమధ్య జరిగిన సీఎం బహిరంగ సభను విజయవంతం కావడంలో తనవంతు పాత్ర పోషించినందుగాను తన్నీరు మల్లికార్జున్‌రావును అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, కోలపూడి యోహాన్‌ఎడవల్లి వీరబాబు, మేళ్లచెరువు ముక్కంటి, కోడి ఉపేందర్‌యాదవ్, కస్తాలదిల్,కస్తాల సైదులు, రెడపంగురాము, కస్తాల రవీందర్, మీసాల శరత్,గంజి శివ, అనిఫ్, కస్తాల ముత్తయ్య, మార్క్స్, కస్తాల సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల సంక్షేమానికి కృషిచేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్

నవతెలంగాణ-కోదాడటౌన్



అణగారిన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడు బాబుజగ్జీవన్‌రామ్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పారా సీతయ్య అన్నారు.శనివారం పట్టణంలో భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపప్రధానిగా దేశానికి ఆయన ఎంతో సేవ చేశారని కొనియాడారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పాలూరిసత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, నాయకులు మాలోతు సైదానాయక్, వీరారెడ్డి, షఫీ, యాకూబ్, వెంకట్, వెంకటరావు, సీతన్న మిత్రమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు తమ బాధ్యతలపై ఎక్కువ దృష్టి సారించాలి

- మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండప్రాంతీయ ప్రతినిధి

ఉపాధ్యాయులు తమ హక్కుల కంటే బాధ్యతలపై ఎక్కువ దృష్టి సారించాలనిమాజీ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు.శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య సుమారు 8 లక్షల మంది తగ్గిపోయిందని ఇది చాలా పెద్ద సంఖ్య అని కావున ఉపాధ్యాయులు తమ హక్కుల కంటే ఎక్కువగా బాధ్యతలు పైనే దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని లేనట్లయితే ప్రభుత్వ విద్య క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితి ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ విద్య మెరుగుకు ప్రభుత్వం కూడా ఇంకాస్త దృష్టి పెట్టి సమూల మార్పులు చేయాలని నేను ఎమ్మెల్సీగా ఉన్న కాలంలో ప్రభుత్వ విద్య మెరుగుదలకు ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు చాలా సూచనలు చేశానని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ .వెంకట్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కొరకు సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిగా కొని యా డారు.



గ్రూప్-1 సాధించిన అభ్యర్థులకు సన్మానం

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 ఫలితాలలో ప్రతిభ కనబరిచిన రమాదేవి , శ్రీనివాస్ కుమారుడు దాడి వెంకటరమణ (2వ ర్యాంక్), విజయలక్ష్మి వెంకట్ రెడ్డి కుమారుడు ఎస్ మనోజ్ కుమార్ (11వ ర్యాంక్) , నర్రా కరుణ శేఖర్ రెడ్డి కుమార్తె శ్రీజా రెడ్డి (184వ ర్యాంక్) ను అభినందించారు. అంతకుముందు బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి కోశాధికారి వాడితే రాజు కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్రకోశాధికారి ఎడ్ల సైదులు, కుటుంబ సంక్షేమ నిధి బోర్డ్ మెంబర్ రమాదేవి రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ అరుణ జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, గేర నరసింహ, ఎం శ్రీనివాస్ రెడ్డి, నలపరాజు వెంకన్న, కృష్ణారెడ్డి, యాదగిరి, పగిళ్ల సైదులు, కొమాగ్రాజు సైదులు, వేదశ్రీ, మిట్టపల్లి మురళయ్య, నరసింహమూర్తి, భాను ప్రకాష్, మధుసూదన్, దాసరి ప్రభాకర్, చింతమల్ల వరలక్ష్మి, పగిడిపాటి నరసింహ, గిరి యాదయ్య, ఎర్నాగుల సైదులు, రాగి రాకేష్, గోన శ్రీలత పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-చండూర్



భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డులో రిజిస్ట్రేషన్, క్లెయిమ్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురై మరణించిన భీమనపల్లి సైదులు కుటుంబాన్ని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వరికుప్పల ముత్యాలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణరంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డులో రిజిస్ట్రేషన్, రెన్యువల్‌లో వస్తున సమస్యలతో అనేకమంది సమస్యలు ఎదుర్కొంటున్నారని వీటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆన్‌లైన్ సమస్యలతో రెన్యువల్ కాకా ఏదైనా ప్రమాదం జరిగి చనిపోతే ఏలాంటి సహాయం లేకుండా కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు లో నమోదు రెన్యువల్‌లో వస్తున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇటీవల ప్రమాదానికి గురై మరణించిన భీమనపల్లి సైదులు కుటుంబానికి అంతంపేట గ్రామ యూనియన్ వారు గుర్తుగా రూ.24 వేల సాయం చేశారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతంపేట గ్రామ కమిటీ యూనియన్ ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కూర హనుమంతు, సహాయ కార్యదర్శి లెంకలపల్లి రాములు, గూడపు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర

ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఈ సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉట్లపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరెడ్డి బాల్ రెడ్డి, వాసుదేవుల రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం మాజీ మంత్రి జానారెడ్డి, ఎంఎల్ ఏ జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణి చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కోరారుబెజవాడ కోటయ్య, బొడ్డుపల్లి వెంకటయ్య, రేపాని ఈదయ్య, చిలుముల దుర్గయ్య,తోడిమ వల్లపు రెడ్డి,రమావత్ లక్ష్మణ్, కిషన్, దుబ్బ కొండలు,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకు ధాన్యం కొనని మిల్లర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మద్దతు ధరకు మిల్లరు ధాన్యం కొనడం లేదని దీంతో రైతుల నష్టపోతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటకు అమ్ము కునేటప్పుడు మిల్లర్ల దోపిడీకి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు. కనీసం వద్దు ధర చెల్లించాలని ప్రభుత్వం ఉన్నతా ధికారులు పదే పదే ప్రకటనలు చేస్తున్నప్పటికీ మిల్లర్లు మాత్రం మద్దతు ధరకు కొనడం లేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు అనేక సాకులు చూసి ధర తగ్గిస్తున్నారని అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. ధాన్యం మిల్లులకు ఎక్కువగా వస్తే ధర తగ్గించి ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు మిల్లర్ల తో సమన్వయపరచుకొని రైతులకు మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో విశిష్ట పంచామృత అభిషేకాలు

నవతెలంగాణ-చండూరు

మున్సిపాలిటీ పరిధిలోని లకినేనిగూడెం గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ సప్తమ వార్షికోత్సవాల సందర్భంగా శనివారం శ్రీ సీతారాముల, ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ దేవతలకు అర్చకులు పున్న వేణు మంత్రోపదేశంతో విశిష్ట పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మెన్ దోటి సుజాత-వెంకటేష్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ సామ యాదవరెడ్డి, మాజీ చైర్మెన్ చిలుకూరి శేఖర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, ఆర్టీసీ వెంకట్ రెడ్డి, గౌరవ సభ్యులు కళ్లెం సురేందర్ రెడ్డి, నల్ల కృష్ణయ్య, కారింగు శ్రీనివాసులు, చొప్పరి లింగయ్య, నల్ల యాదయ్య, కాసాల మాధవరెడ్డి, సామ సత్తిరెడ్డి, సింగపురం సంజీవరెడ్డి, కారింగు రాజు, సామ రవీందర్‌రెడ్డి, సామ రాంరెడ్డి, జక్కలి నరేష్, కారింగు చంద్రశేఖర్, కళ్లెం సైదిల్‌రెడ్డి, సామ ప్రవీణ్‌రెడ్డి, బల్సుల పరమేష్, యాస యాదిరెడ్డి, కారింగు సైదులు పాల్గొన్నారు.



సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు మండలం పటేల్‌గూడెంలో శనివారం గ్రామప్రజలకు , రేషన్ షాపు ద్వారా కాంగ్రెస్ నాయకులు, సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పారంభించారు. సన్న బియ్యం పథకం హామీ ఇచ్చి అమలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిక్క శ్రీనివాసు, పులుగంయాదిరెడ్డి, నరసింహులు,జహంగీర్, విక్రమ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యంతోనే పార్లమెంట్‌లో వక్ఫ్‌బోర్డు బిల్లుకు అమోదం

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-వలిగొండ రూరల్



కాంగ్రెస్ వైఫల్యంతోనే బిజేపీ ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం వలిగొండ మండలంలోని ఏదుళ్ల గూడెం గ్రామానికి చెందిన గూడూరు మోహన్‌రెడ్డి (రిటైర్డ్ ఎస్ఇ నీటిపారుదల శాఖ) ఏర్పాటుచేసిన సంతాపసభలో ఆమె మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిలతో కలిసి పాల్గొని మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ముస్లీం మైనార్టీల పట్లచిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టానికి సవరణలు చేస్తూ ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు బిల్లు సందర్భంగా పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ నోరు మెదపలేదని, ప్రియాంకగాంధీ లాంటి వారికి పార్లమెంట్‌కు రావడానికి తీరిక రాలేదన్నారు.ఓట్లప్పుడు పెద్ద పెద్ద మాటలు చెప్పి వక్ఫ్ బోర్డు బిల్లు విషయంలో పల్లెత్తు మాట మాట్లాడలేదని విమర్శించారు. బీఆర్ఎస్ 30 కోట్ల మంది మైనార్టీల పక్షాన వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా పోరాడుతుందని తెలిపారు.

ప్రకృతి తెచ్చిన కరువు కాదు ..కాంగ్రెస్ తెచ్చిన కరువు

టేకులసోమారం కు చెందిన పనుమటి జంగారెడ్డి కి చెందిన ఎండిన పంటపొలాలను పరిశీలించి ఆవేదన చెంది రైతులతో మాట్లాడుతూ ప్రకృతి తెచ్చిన కరువుకాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల గోస పట్టదని, పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.రైతుల సంక్షేమాభివృద్ధికి గూడూరు మోహన్‌రెడ్డి చేసిన సేవలు అభినందనీయమన్నారు.రిటైర్డ్ నీటిపారుదల ఎస్ఇ గూడూరు మోహన్‌రెడ్డి 2008-07 సంవత్సరంలో శ్రీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా 600 ఎకరాలకు సాగునీరందించే పథకానికి శ్రీకారం చుట్టి ఎదుళ్లగూడెం గ్రామ రైతులకు నిరంతరాయంగా సాగునీరందించి రైతులు అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు.రైతుల కోసం స్వంత నిధులతోపాటు తన భూమిని కూడా దానమిచ్చి శ్రీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతుల సాగునీరందించిన ఆయన సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్‌ఈఈలు శ్యామసుందర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సత్తిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మ వెంకట్రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్‌గౌడ్,పనుమటి మమత నరేందర్ రెడ్డి, దేగల పాండరి, ఎండి అఫ్రోజ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

నవతెలంగాణ-నకిరేకల్

చత్తీస్‌ఘడ్‌లో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని, ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం డేవిడ్‌కుమార్, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు గాజుల శ్రీనివాస్, జనశక్తి రాష్ట్ర నాయకులు బొమ్మ కంటి కొమరయ్య, బహుజన మహాసభ జిల్లా కన్వీనర్ చెడుపెల్లి కాశీరాం డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని రౌండ్ టేబుల్ సమావేశం అంబటి చిరంజీవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడు తున్నాయన్నారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్ కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి ఆదివాసి జాతి రక్షణ కోసం నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి వై ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాగర్, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు వెంకన్న, జరీనా, పి డి ఎస్ యు (వి) రాష్ట్ర నాయకులు పల్లె బోయిన జానీ, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామి డోజూ వెంకటేశ్వర్లు, బి.వి చారి, బీసీపీ జిల్లా నాయకులు బోలికొండ లింగయ్య, ఐ ఎఫ్ టి యు నాయకులు బొంగరాల నరసింహ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బిరెడ్డిసత్తిరెడ్డి, పుట్ట సత్తయ్య మంగయ్య పాల్గొన్నారు.

కామినేని మెడికల్ కళాశాలలో టీబీ నిర్ధారణ యంత్రం ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణ కేంద్రంలోని కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) లోటీబీ(ట్యూబర్ క్యూలోసిస్) వ్యాధి నిర్ధారణకు ఆధునిక యంత్రం (ట్రూనాట్)ను జిల్లా టీబీ నిర్ధారణ అధికారి డాక్టర్ కల్యాణ్ శనివారం ప్రారంభించారు. ఆధునిక పరికరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు సమయానుకూలంగా చికిత్స అందేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కామినేని మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ పివి రామ్మోహన్ మాట్లాడుతూ దీని ఏర్పాటు వల్ల నార్కట్ పల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు తక్కువ సమయంలో టీబీ నిర్ధారణ జరిగే అవకాశం లభిస్తుందన్నారు.



ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మెన్‌కు మాతృయోగం

నవతెలంగాణ-మునుగోడు

ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మెన్‌మాధగొని మారయ్య గౌడ్, మునుగోడు నమస్తే తెలంగాణ రిపోర్టర్ మాధగొని బిక్షమయ్య గౌడ్ మాతృమూర్తి మాధగోని లక్ష్మమ్మ(85) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మండలంలోని స్వగ్రామం రత్తిపల్లి లో లక్ష్మమ్మ కు మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు , వివిధ పార్టీల నాయకులు , ప్రజా సంఘాల నాయకులు , విద్యార్థి సంఘాల నాయకులు ఆమె భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . కుటుంబాన్ని పరామర్శించి పగడా సానుభూతి తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో మాజీ సర్పంచులు మిర్యాల వెంకటేశ్వర్లు , సురిగి చలపతి , గుర్జ రామచంద్రం , దేశిడి యాదయ్య గౌడ్ , జానయ్య , సీపీఐ మండల కార్యదర్శి చాపల శీను , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు , అయితగోని నరసింహ , బి లాలు , సీనియర్ జర్నలిస్ట్ తిరందాస్ శ్రీను , కట్కూరి లింగస్వామి , వెంకన్న తదితరులు ఉన్నారు



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-భువనగిరిటౌన్



మోత్కూర్ మండలంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు చేతుల మీదుగా 36 మంది లబ్ధిదారులకు గాను రూ.964000 చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండుగోని రామచంద్రగౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపడానికే సన్న బియ్యం పంపిణీ

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-మోటకొండూరు



మోటకొండూరు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. దొడ్డు బియ్యం వల్ల ఎక్కువగా వ్యాపారం జరుగుతుందని, ఉన్నవాడు తినే సన్న బియ్యాన్ని పేదలు తినాలనే ఉదేశ్యం తో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంపిణీ చేస్తున్నారన్నారు.మండలంలో కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి,జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అంబేద్కర్ చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సమావేశంలో పాల్గొన్నారు.సమావేశం అనంతరం ప్రతిజ్ఞ చేసారు. ఆ తర్వాత మోటకొండూరు మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామశాఖలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే మనకు హక్కులు ప్రసాధించబడ్డాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కో ఆర్డినేటర్ బొజ్జ సంధ్య, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాని సుబ్రహ్మణ్యం, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ , ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్‌గౌడ, ంండల అధ్యక్షులు గంగపురం మల్లేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తండపాండు రంగం, ఇల్లందుల మల్లేష్ ,భూమండ్ల శ్రీనివాస్, ఓయూ జేఏసి నాయకులు కంకల ఎలేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, యుత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు, వంగాల మల్లేష్, మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సి, బొట్ల కవిత, మాధవి పాల్గొన్నారు.

ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషాకు ఘనసన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన న్యాయవాది ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషాను శనివారం పట్టణకేంద్రంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ హిమబిందుఅరుణ్‌కుమార్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, కాలనీ వాసులు సన్మానించారు. ఈ సందర్భంగా ఖయ్యుమ్ పాషా మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తానన్నారు. చౌటుప్పల్‌లో మరిన్ని అదనపు కోర్టులు ఏర్పాటుచేయడానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌డి.మహబూబ్, వెల్తూరి జంగయ్య, చింతల ప్రభాకర్‌రెడ్డి, కాసుల లక్ష్మయ్య, నల్లబెల్లి కిషన్, నోముల బుచ్చిరెడ్డి, గంట శంకర్‌రెడ్డి, జగన్, గోపగోని వెంకటేశ్, ఎమ్‌డి.ఖాసీమ్, నాగరాజు, వినీల్, రాజు, అర్షద్, రేహాన్ పాల్గొన్నారు.

8న రజక వృత్తిదారుల మండల సదస్సు

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 8న రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించే రజక వృత్తిదారుల సదస్సును జయప్రదం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆవనగంటి స్వామి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య కోరారు. శనివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో సదస్సు కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమయస్యలు -ఉపాధి కల్పన మార్గాలు అంశంపై సదస్సు జరుగుతుందని, మండల వ్యాప్తంగా ఉన్న రజక వృతిదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కొండూరి శంకర్, జిల్లా కమిటి సభ్యులు పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్, బోనగిరి శ్రీను, నడిగోటి రమేష్, అక్కెనపల్లి లింగయ్య, పొట్లచెర్వు శంకరయ్య, బొడ్డుపల్లి లింగస్వామి, మంద్ర మల్లేశం, అవనగంటి రవీందర్, పొట్లచెర్వు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండల కేంద్రంలో వాకింగ్ వెళ్తున్న మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆలేరు పట్టణంలోని సిల్క్‌నగర్ కాలనీకి చెందిన చింతకింది చంద్రకళ ఒంటరిగా బహుదూర్‌పేట వైపు వాకింగ్ వెళ్తున్న గ్రామంలో, కాపుకాసిన దొంగ ఆమె వెనుక నుండి వచ్చి అదను చూసి , నోరు మూయగా, బాధితురాలు దొంగతో జరిగిన పెనుగులాటలో కిందపడింది. వెంటనే మెడలో నుండి దొంగ పుస్తెలతాడు గుంజుకొని బైక్‌పై బహుదూర్‌పేట వైపు పరారయ్యాడు.కాసేపయ్యాక వేరే వాళ్ళు రావడం అంతలోపే దొంగ పరారయ్యాడు.నాలుగుతులాల బంగారు పుస్తెలతాడు సుమారు రూ.3.50 లక్షలు ఉంటుందని బాధితురాలు వాపోయారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మీయతను పంచుకునే ఒక గొప్ప వేడుక ఆత్మీయ సమ్మేళనం

- ఘనంగా పలివెలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మునుగోడు



పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య గత ఆత్మీయతను పంచుకునే ఒక గొప్ప వేడుక అని రిటైర్డ్ ఎంఈఓ చంద్రారెడ్డి అన్నారు . శనివారం మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 పదో తరగతి పూర్తితి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు . తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పూలు చల్లుతూ స్వాగతం ఘనంగా స్వాగతం పలికారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయుల తోనే తిరిగి పాఠాలు బోధింపజేసుకుని అనుభూతిని పొందారు. 22 ఏండ్ల కిందట పదవ తరగతి పూర్తి చేసి వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా తిరిగి పలివెల పాఠశాలను సందర్శించి ఎంతో ఆనందంగా గడిపారు.తాము చదివిన పాఠశాలను, పాఠశాల గదులను సందర్శించి సందడి చేశారు. ఆత్మీయ సమ్మేళనకు హాజరైన ఉపాధ్యాయులు కుమారస్వామి, ఎల్లయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఉదయ్ శ్రీ, సుప్రియ, నర్సింగరావు, సత్తయ్య, తలిత హాజరయ్యారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆ రోజులలో విద్యార్థులు చాలా క్రమశిక్షణగా ఉండేవారని, వారికి చదువు చెప్పడంలో మంచి అనుభూతి పొందేవారమని అన్నారు. తాము చదువు చెప్పిన విద్యార్థులు ఎదిగి ఉన్నత స్థానాల్లో స్థిరపడితే మొట్టమొదటిగా తామే సంతోషపడతామని, ఈ విధంగా పలివెల పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయ సన్మానించికి జ్ఞాపిక అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్




ఆలేరు పట్టణానికి చెందిన పసుపునూరి వీరేశం సమాజ సేవలను గుర్తించి, సర్వేజనా సుఖినోభవంతు జాతీయ సమస్త సేవరత్న, ఉగాది పురస్కారం అవార్డు అందించిన సందర్భంగా వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో వీరేశంకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఆలేరు వాసవి పరపతి సంఘము అధ్యక్షులు సముద్రాల ఐడియా శ్రీనివాస్ ,ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం , ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు చొలేటి ప్రకాష్,గంప కృష్ణ ,గందే అంజయ్య, ఆర్య వైశ్య సంఘం పట్టణ నాయకులు సముద్రాల రవి, అయిత వెంకటేష్, కస్తూరి వెంకటేష్ ,తోట ప్రశాంత్ ,బెలదే కాశీ ,బిల్దే సంతోష్, సముద్రాల శీను, మురారి శెట్టి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొంపెల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపెల్లి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొంపెల్లి గ్రామానికి చెందిన వీరమల్ల నాగరాజ్ కు 26 వేలు , చేపూరి యాదగిరి కి 15 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావడంతో శనివారం మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు ,వెదిరే విజేందర్ రెడ్డి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్నది అని అన్నారు . ఈ కార్యక్రమంలో మక్కెన అప్పారావు ,సింగిల్ విండో డైరెక్టర్ మదరగోని యాదయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య, ఉపాధ్యక్షులు జీడిమడ్ల వెంకటయ్య , సూర నగేష్ , తదితరులున్నారు .



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మనం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బండారు చంద్ర శేఖర్ తండ్రి బండారు ఎల్లయ్య జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం వచ్చిన సందర్భంగా బయట ఎక్కడ ఉచితంగానీరు దొరకటం లేదు కాబట్టి బాటసారులకు దాహం తీర్చేందుకు మనం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో విశిష్ట పంచామృత అభిషేకాలు

నవతెలంగాణ-చండూరు

మున్సిపాలిటీ పరిధిలోని లకినేనిగూడెం గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ సప్తమ వార్షికోత్సవాల సందర్భంగా శనివారం శ్రీ సీతారాములు, ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ దేవతలకు అర్చకులు పున్న వేణు మంత్రోపదేశం తో విశిష్ట పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత- వెంకటేష్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ సామ యాదవరెడ్డి, మాజీ చైర్మెన్ స్ చిలుకూరి శేఖర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, ఆర్టీసీ వెంకట్ రెడ్డి, గౌరవ సభ్యులు కళ్లెం సురేందర్ రెడ్డి, నల్ల కృష్ణయ్య, కారింగు శ్రీనివాసులు, చొప్పరి లింగయ్య, నల్ల యాదయ్య కాసాల మాధవరెడ్డి, సామ సత్తిరెడ్డి, సింగపురం సంజీవరెడ్డి, కారింగు రాజు, సామ రవీందర్ రెడ్డి, సామ రాంరెడ్డి, జక్కులి నరేష్, కారింగు చంద్రశేఖర్, కళ్లెం సైదిల్ రెడ్డి, సామ ప్రవీణ్ రెడ్డి, బల్లుల పరమేష్, యాస యాదిరెడ్డి, కారింగు సైదులు తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత జాబితా నుండి తొలగించి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



నాగార్జునసాగర్ ప్రాజెక్టు లో ముంపునకు గురై సర్వం భూమిని కోల్పోయిన చీత్రియాల, నల్ల చలమూల గ్రామాల భూ నిర్వాసితులకు 206 సర్వేనెంబర్ పిఓబి నిషేధిత జాబితా నుండి తొలగించి అసలైన లబ్ధిదారులను గుర్తించి వారికి రైతు భరోసా, రైతు రుణమాఫీ, బ్యాంకు రుణాలను అందే విధంగా చూడాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కంబాలపల్లి ఆనంద్ కోరారు. శనివారం నేరేడు గొమ్ము మండల పరిధిలోని నల్ల చలమూల గ్రామంలో భూ నిర్వాసితులతో ఏర్పాటు చేసినసమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో 1964 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 9604 ఎకరాల రిజర్వ ఫారెస్ట్ భూమి నుండి 1500 ఎకరాలు డి ఫారెస్ట్ భూములుగా మార్చి డి ఫామ్ సర్టిఫికెట్లు ఇచ్చి రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వడం జరిగిందని అప్పటినుండి దాదాపు 1500 ఎకరాల భూమిని నిర్వాసితులు సాగు చేసుకుని పంటలు పండిస్తున్న బ్యాంకుల నుండి రుణాలు తీసుకోవడం జరిగిందని కొంతమంది రెవెన్యూ అధికారులు, దళారులు కలిసి ఈభూమిని అదనంగా అక్రమంగా పట్టా చేసుకొని ఆధార్ కార్డులో పేర్లు తప్పులు ఉండడం వల్ల అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా, రుణమాఫీ రాక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిత్రాల నల్ల చలమూలా గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి పిఓపి నిషేధిత జాబితా నుండి తొలగించి భూ నిర్వాసితులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రుణాలు, క్రయవిక్రయాలు జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు పాపయ్య, జి. ఆంజనేయులు, బొంగు వెంకటయ్య, కుక్కల పుల్లయ్య, ఆంజనేయులు, చెన్నయ్య, శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర ఛత్రపతి పెట్రోలు బంకులో ఘరాన మోసం

- 200 మిల్లీలీటర్లు తక్కువ పోసిన పెట్రోలు
- వినియోగ దారులు ఆందోళన



నవతెలంగాణ-పెద్దవూర

అసలే పెరిగిన ధరలతో వినియో గదారులు సతమతవుతుంటే పెట్రోల్ బంక్ యజమానులు కొలతలలో మోసం చేస్తూ వినియోగదారుల నడ్డి విరుస్తున్నారు. పెద్దవూర మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ హెచ్ పీ పెట్రోల్ బంక్ లో వినియోగ దారుకి పెట్రోల్ తక్కువ పోస్తూ మోసం చేస్తున్నారు. ఒక వినియోగదారుడు శనివారం రూ.440తో పెట్రోల్ రెండు సమానంగా వున్న బాటిళ్లలో పెట్రోలు పోయించు కున్నారు. ఒక బాటిల్లో 220,మరొక బాటిలో 220 పెట్రోలు పోయించు కున్నారు. ఒక బాటిల్లో తక్కువ పెట్రోలు రావడం తో తక్కువ పోశారని వినియోగదారుడు అడగటంతో అక్కడ గొడవ జరిగింది.పెట్రోలు బంకు దగ్గరకి వచ్చిన వినియోగదారులు ఆందోళన కు దిగారు. ఈ విషయం పోలీస్ వారికి తెలియ జేయడంతో స్థానిక ఎస్ ఐ వీరబాబు అక్కడి కి చేరుకొని ఆదోళ న చేస్తున్న వారితో మాట్లాడారు. ఆ తరువాత బాటిళ్ల లోని పెట్రోలు కొలువగా ఒక బాటిల్లో 200 మిల్లీలీటర్లు తక్కువ వచ్చినట్టు తెలిపారు. ఈ పెట్రోలు బంకు లో పెట్రోలు వున్నా అయిపోయిందని చెప్పి పవర్ పెట్రోలు వినియోగ దారులకు పోసిన సంఘటనలు అనేక సార్లు జరిగిందని వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపణలు కూడా వచ్చాయి. ఇప్పుడు ఈ సంఘట జరుగడంతో మండల వ్యాప్తంగా చర్చించు కుంటున్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

నవతెలంగాణ-చింతపల్లి



మండల పరిధిలో వింజమూరు ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘంమండల నాయకులు పోలే యాదయ్య ఆరెకటి మురళి , నాయకులు పోలే యాదయ్య మాదిగ , ఆరెకంటి మురళి మాదిగ ఏర్పుల పెద్ద రాములు ఏర్పుల మైబు ఏర్పుల నడిపి ఇద్దయ్య మాదిగ ఆరెకటి పృథ్వీరాజ్ ఏర్పుల అర్జున్ విడుదొడ్డి కృష్ణయ్య నాగిళ్ల రాములు ఏర్పుల సంజీవ ఏర్పుల డావలయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: స్థానిక ఎంపీడీఓ, తహసీల్దార్, గ్రామ పంచాయతీ కార్యాలం కార్యాలయాల్లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రంలో సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి, సినియర్ అసిస్టెంట్ భరద్వాజ్, ఆర్ఐ సైదులు. పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేంద్ర కుమార్,రెవెన్యూ, సిబ్బంది పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బస్టాండ్ వద్ద నందికొండ మున్సిపాలిటీ మాదిగ సోదరుల ఆధ్వర్యంలో, ఎస్.సి ఎస్.సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్ పాల్గొని మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో ఎస్.కోటేశ్వరరావు(ల్యాబ్),ఆదాసు విక్రమ్,చంద్రమౌళి, ఆడే నాగర్జున, గుంటి సూర్య కోటేశ్వరరావు,నిర్మల,జానీ, ప్రెస్ శీను,అలిపిరి శ్రీను తదితరులున్నారు.

మర్రిగూడ : స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహి చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, సూపరింటెండెంట్ సయ్యద్ యాకూబ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయలసాగుతో లాభాలు

ఉట్లపల్లి లో కూరగాయల సాగుచేసి లాభాలు గడిస్తున్న రైతులు

నవతెలంగాణ-పెద్దవూర



సాంప్రదాయ సాగుకు స్వస్తిచెప్పి ఆధునిక సాగు వైపు అడుగులు వేస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు కొందరు రైతులు. ఆధునిక పద్ధతుల్లో కూరగాయల సాగుతో ఆదాయం పెరిగిపోయింది. వారం వారం చేతికి ఆదాయం అందుతోంది. మండలంలోని ఉట్లపల్లి లో ఇలా 15 మంది రైతులు ఒక్కొక్కరు ఎకరం సాగు చేశారు. 30 మంది రైతులు 100ఎకరాలలో దొండ సాగు చేశారు. సంవత్సరానికి ఈజీగా 3 నుంచి రూ.4 లక్షలు వరకు కూరగాయల సాగులో సంపాదిస్తున్నారు.

మండలంలోని ఉట్లపల్లికి చెందిన రైతులు.115 ఎకరాల విస్తీర్ణంలో కూరగాయలను సొర,దొండ సాగు చేసి ఆదాయం గడిస్తున్నారు. అందులో అంతర పంటలు టమాట, వంకాయ వంటి కూరగాయలు వేసుకుంటున్నారు.నాణ్యమైన విత్తనాలను వనపర్తి, పెబ్బేరు,గద్వాల సమీపంలోని నర్సరీల్లో కొనుగోలు చేశారు. గత పదేళ్ల గా వంకాయ,దొండ కాకర, బీర, , బెండ,సాగు చేస్తున్నారు. ఏడాది పొడవునా దిగుబడిని హైదరాబాద్, ఖమ్మం, గుంటూరు నిర్వహించే సంతల్లో విక్రయిస్తున్నారు. ఇంతకు ముందు వారానికి ఒక్కొక్క రైతుకు రూ.8 వేల నుంచి రూ10 వేల వరకు ఆదాయం వస్తోంది. ప్రస్తుతం ఇప్పుడు 6 వేల నుంచి 8 వేలు ఆదాయం వస్తుందని రైతులు తెలిపారు.

నెలకు రూ.20 వేల ఆదాయం..

సాంప్రదాయ సాగులో పెట్టుబడి ఎక్కువ, దిగుబడి తక్కువ రావడాన్ని గుర్తించి పులిచర్ల చెందిన రైతు గార్లపాటి బిక్షం రెడ్డి సంప్రదాయ పద్ధతికి స్వస్తి పలికాడు. కూరగాయలు, ఆకుకూరలు పండిస్తూ ఆదాయం పొందుతున్నారు. ఇలా నెలకు రూ.20వేల వరకు సంపాదిస్తూ తనకున్న 4 ఎకరాల్లో ,దొండ,సాగు చేస్తున్నారు. కూరగాయలను సంతల్లో విక్రయిస్తూ ఆదాయాన్ని సంపాదిస్తున్నారు. మార్కెట్?లో డిమాండ్ ఉన్న వాటిని సాగు చేస్తే నష్టాలు పోయి మంచి ఆదాయం వస్తుందని రైతులు నిరూపిస్తున్నారు.

ఏడాదికి రెండు లక్షల ఆదాయం వస్తుంది

రైతు- ఉట్లపల్లి-బీరెడ్డి బాల్ రెడ్డి

ఐదెకరాల పొలం ఉండగా అందులో నాలుగు ఎకరాల్లో వరి పండిస్తున్నాను. మరో ఎకరంలో సొర సాగును చేస్తున్నా. తక్కువ మంది కూలీలతో తన భార్య, తాను కలిసి పనులు చేస్తున్నాము.ఇలా చేయడం వల్ల కూలీల ఖర్చులు సైతం తగ్గాయి. ఏడాదికి ఖర్చులు పోగా సుమారు రూ.2 లక్షలు ఆదాయం వస్తోంది. ఇదంతా మండల వ్యవసాయాధి కారులు సలహాలు, సూచనలు తీసుకుని సంరక్షణ పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడి పొందుతున్నాం

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



రోడ్డు ప్రమాదంలో యువతి మృతిచెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పిల్లలమర్రి గ్రామానికి చెందిన దాసరి విజిత(23) . రాయినిగూడెం సమీపంలో 7 ఆర్ హెూటల్ లో పని చేస్తున్నది, విజిత విధులకు వెళ్తూ హెూటల్ దగ్గర రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి సూర్యాపేట వైపు వేగంగా వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈ నెల 6న మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ఉచితకంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మను మయ సంఘం ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి వారిని ఇక్కడకు క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని శంకర్ కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ హైదరాబాద్ జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని కోరారు.

డ్రగ్స్ అనర్థాలపై వినూత్న ప్రచారం

నవతెలంగాణ-కట్టంగూర్



డ్ర గ్స్ వినియో గం ప్రాణాంతకమని వాటికి యువత దూరంగా ఉండా లని సూర్యాపేట జిల్లా గోరెంట్ల (ప్ర బ. ి త్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ శనివారం కట్టంగూరు సంతలో వినూత్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంతలో విస్తృతంగా పర్యటిస్తూ మైక్ ద్వారా ప్రచారం చేస్తూ కరపత్రాలను పంచుతూ నో డ్రగ్స్-సేవ్ లైఫ్ అనే నినాదంతో అవగాహన కల్పించి మాట్లాడారు. ఒక వైపు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూనే సెలవు దినాల్లో జిల్లా నలు మూలలో జరిగే జాతరలో, సంతలో యువ తకు సందేశం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.